# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

18.9.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 95 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి



- పాక్ అణు బెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

02

నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు.



# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

## దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం

- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

**హైదరాబాద్ :** ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతు న్నాయి. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు.

మిగతా 2 లో

## విద్యావిధానంలో సమూల మార్పులు

- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సీఎం రేవంత్ సూచన

# చరిత్రలో ఆపరేషన్‌పోలో ప్రధాన ఘట్టం

## నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

### విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్



**హైదరాబాద్ :** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో ర జాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు త ట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆ టంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మిగతా 4 లో

## ఈవీఎంలపై అభ్యర్థుల ఫోటోలు

కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి



02

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ


- జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

04

దేశంలోని 140 కోట్ల మందికి వర్తించేలా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు.



## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం



02

భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం

అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.



## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

03

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోక డలను ఆనాటి తెలం గాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్తామని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

02

తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్ మండిపడ్డ కేంద్రహోం మంత్రి అమిత్ షా

02



## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి

02



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 కరీంనగర్ గురువారం 18 సెప్టెంబర్ 2025

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

## తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

## ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి




**ముంబై, సెప్టెంబర్ 17:** మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది.. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు-, అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘట నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాం తంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలా పాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.

# నగరంలో మరోమారు భారీ వర్షం

## పలు చోట్ల నీళ్లు నిలిచి ట్రాఫిక్‌కు కష్టం



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మరోవైపు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు బారులుతీరాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో మూడు, నాలుగు రోజులపాటు- వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే మిగిలిన జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

మొదటి పేజీ తరువాయి

ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.





# విద్యావిధానంలో సమూల మార్పులు

## పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి


## దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి

## అధికారులకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలన్నారు. తెలంగాణ దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలు న్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై అభ్యర్థుల ఫోటోలు

## కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ఈవీఎం మిషన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

## మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

**భోపాల్, సెప్టెంబర్ 17:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

## చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్

## మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

# త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

- తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర, పొన్నం సూచన






**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

**దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై..**

**తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవ డం ఓతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు- యూరియా రాక ఆలస్యమవుతుం దని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది టెండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు. తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నా రు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు- చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

**నక్సలైట్లతో చర్చలు జరపాల్సిందే: బీవీ రాఘవులు**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 17:** ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని మొదటి నుంచి సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. నిన్న నక్సలైట్ల పేరుతో బయటికి వచ్చిన లేఖ నిజమా? కాదా అన్నది పక్కన పెడితే సమస్యకు పరిష్కారం చర్చల ద్వారానే అవుతుందని ఆయన పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో వీర తెలంగాణ రైతాంగ పోరాట బహిరంగ సభ ఏర్పాటు- చేశారు. బహిరంగ సభలో పాల్గొన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపేసి నక్సలైట్లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరిపే అర్హత కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లేదని ఆయన మండిపడ్డారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారాయన. తెలంగాణ సాయుధ పోరాటంలో అసలు బీజేపీ పార్టీ లేనేలేదన్నారు. బీజేపీ విమోచనం పేరుతో మోసం చేస్తుందని.. బీజేపీ, నైజాం విధానాలు ఒక్కటే...ఇద్దరు బ్రిటిష్ వారికి ఏజెంట్లు-గా పని చేశారన్నారు. సాయుధ పోరాటంలో ఈూ, ఇఓ పార్టీల నుంచి ఒక్కరైనా ఉన్నారా...ఆనాడు నైజాం భూ స్వాములని ప్రోత్సహిస్తే ఇప్పుడు కార్పొరేట్ శక్తుల్ని బీజేపీ ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రెచ్చగొట్టడానికి బిజెపి వాళ్లు విమోచన దినోత్సవం జరుపుతున్నారని దుయ్యబట్టారు.

## ఏసీబీకి చిక్కిన తహసిల్ ఉద్యోగులు


**లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**ఖమ్మం, సెప్టెంబర్ 17:** మరో ముగ్గురు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రూ.10 వేలు లంచం తీసుకుంటూ తహసీల్ కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ కోసం తల్లాడ తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడిని అక్కడి అధికారులు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం తహసీల్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేషర్ శివాజీ రాథోడ్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డాడు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మాలోత్ భాస్కర్‌రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వీరిని వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## నిరుద్యోగులకు అండగా ఉంటా

**వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా ● ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో యు-వత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సంపాదకీయం



# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు!

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్యం పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా ఆరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్ ను పదవీచ్యుత తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహ రించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణ కాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతు న్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదా లకు కారణం అవుతోంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మోడీ ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజభవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలుగా కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుం టున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయా ఓలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవడన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్య పరిహా సమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలప డేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించు కుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టు కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోపేంగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

# చరిత్రలో ఆపరేషన్ పోలో ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్






**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్మూకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ
# పర్యావరణ విధ్వంసమా

**కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు ● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# తిరిగి ప్రారంభమైన వైష్ణోదేవి యాత్ర

**శ్రీనగర్, సెప్టెంబర్ 17:** భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపోవడంతో నిలిచిపోయిన వైష్ణో దేవి యాత్రను పునరుద్ధరించారు. 22 రోజులుగా నిలిచిపోయిన ఈ యాత్ర బుధవారం తిరిగి ప్రారంభమైంది. బుధవారం నుంచి ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు మంగళవారం ట్వీట్ చేసింది. ఈ యాత్ర తిరిగి ప్రారంభం కావడంతో.. బుధవారం తెల్లవారుజామున బన్‌గంగా దర్శన్ గేట్ వద్దకు వందలాది మంది భక్తులు చేరుకున్నారు. ఈ యాత్రను తిరిగి ప్రారంభించడంతో అమ్మవారి భక్తుల్లో ఆనందం వెల్లువిరిసింది. వైష్ణో దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు ఉన్న రెండు మార్గాలను బుధవారం ఉదయం 6 గంటలకు తెరిచారు. యాత్రలో పాల్గొనే భక్తుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించింది. మరి ముఖ్యంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శరన్నవరాత్రులు.. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో వస్తారని శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు అంచనా వేస్తోంది.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ

- జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి




**విశాఖపట్నం,సెప్టెంబర్ 17:** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం 18 సెప్టెంబర్ 2025 కరీంనగర్ 5



# ఈ ఆహారాలను రాత్రి పూట తీసుకుంటే ఎన్నో లాభాలు.. చక్కని నిద్ర కూడా..!




ఆరోగ్యంగా ఉండాలంటే రోజులో నిర్దిష్టమైన సమయంలో మనం పోషకాహారాలను తినాల్సి ఉంటుంది. కొందరు ఉదయమే పౌష్టికాహారాన్ని తింటారు. మరికొందరు సాయంత్రం సమయంలో తింటారు. అయితే రాత్రి పూట ఎలాంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఎందుకంటే సాధారణంగా రోజూ రాత్రి సమయంలో ఆహారం ఎక్కువగా తినేందుకు, లేదా ఏది పడితే అది తినేందుకు చాలా మంది ఆసక్తిని చూపించరు. అయితే రాత్రిపూట తినదగిన పౌష్టికాహారాలు కూడా కొన్ని ఉన్నాయి. వాటిని ఆ సమయంలో తింటేనే ఎక్కువ లాభాలు కలుగుతాయి. రాత్రి పూట ఈ ఆహారాలను తగిన మోతాదులో తింటే శరీరానికి అనేక పోషకాలు లభించడమే కాకుండా, పలు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక రాత్రి పూట తినదగిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**చెర్రీలు..**

చెర్రీ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో ఉంటాయి. వీటిని తినేందుకు చాలా మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే ఈ పండ్లు తియ్యగా ఉంటాయి కనుక రాత్రి పూట వీటిని తింటే క్యాలరీలు చేరుతాయని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే ఈ పండ్లను వాస్తవానికి రాత్రి పూటే తినాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఈ పండ్లను తింటేనే ఎక్కువ లాభాలు కలుగుతాయి. చెర్రీ పండ్లను రాత్రి పూట గుప్పెడు మోతాదులో తినాలి. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. కనుక నిద్ర సమస్య ఉన్నవారు, మానసిక సమస్యలు ఉన్నవారు రాత్రి పూట ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**కివి పండ్లు..**


కివి పండ్లు కూడా మనకు ఆరోగ్యకరమైన ప్రయోనాలను అందిస్తాయి. ఈ పండ్లను కూడా రాత్రి పూట తినవచ్చు. రాత్రి పూట నిద్రకు ముందు ఒక కివి పండును తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటే శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. అలాగే కివి పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం రాత్రి పూట తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. కణాలు పునర్నిర్మాణమవుతాయి. దీంతో మరుసటి రోజు ఉదయం నిద్ర లేచే సరికి యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. రాత్రి పూట నిద్రకు ముందు బాదం పప్పును కూడా తినవచ్చు. ఈ పప్పులో ఉండే మెగ్నిషియం వల్ల కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది.

**వాల్ నట్స్..**

రాత్రి పూట నిద్రకు ముందు వాల్ నట్స్‌ను కూడా తినవచ్చు. ఈ నట్స్‌లో ఏఎల్ఏ అనే ఫ్యాటీ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. దీని వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఉత్తేజంగా ఉంటుంది. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచే సరికి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. అలాగే రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. ఇక రాత్రి పూట పాలను తాగడం వల్ల కూడా ఎంతో మేలు జరుగుతుంది. రాత్రి పూట నిద్రకు ముందు ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా తేనె లేదా పసుపు లేదా మిరియాల పొడి కలిపి తాగితే ఎన్నో లాభాలు కలుగుతాయి. రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా నిద్ర చక్కగా పడుతుంది. ఇలా పలు ఆహారాలను రాత్రి పూట తీసుకుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## కివి పండ్లను పొట్టుతో సహా తినవచ్చా..?

### తింటే ఏమవుతుంది..?



కివి పండ్లను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. సాధారణంగా చాలా మంది జ్వరం వచ్చినప్పుడు ఈ పండ్లను తింటుంటారు. కివి పండ్లను తింటే జ్వరం నుంచి త్వరగా కోలుకోవడమే కాకుండా, డెంగీ వంటివి వచ్చిన సందర్భాల్లో ప్లేట్‌లెట్లు త్వరగా పెరుగుతాయి. దీంతో ప్రాణాపాయం తప్పుతుంది. ఇలా కివి పండ్లు మనకు ఎంతో మేలు చేస్తాయి. అయితే కివి పండ్లను చాలా మంది తొక్క తీసేసి తింటారు. కానీ ఈ పండ్లను తొక్కతో సహా తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కివి పండ్ల పొట్టు చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ పండ్లను తొక్కతో సహా తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. కివి పండ్లను పొట్టుతో సహా తినాల్సిందేనని వారు సూచిస్తున్నారు.

**పోషకాలు అధికం..**

కివి పండ్ల తొక్కలో అనేక పోషకాలు ఉంటాయి. ఫైబర్, ఫోలేట్, విటమిన్ ఇ అధికంగా ఉ ంటాయి. కనుక ఈ పండ్లను తొక్కతో సహా తింటే ఆయా పోషకాలను పొందవచ్చు. కివి పండ్ల తొక్కలో ఉ ండే ఫైబర్ కారణంగా మనం తినే ఆహారాల్లో ఉండే ఫోలేట్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. విటమిన్ ఇ ని కూడా శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది. కివి పండ్ల తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉ ంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఒడవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

**ఇలా చేయండి..**

ఉ అయితే కివి పండ్ల తొక్కపై ఉండే వెంట్రుకల లాంటి నిర్మాణం వల్ల ఈ తొక్కను తినేందుకు ఎవరూ ఇష్టపడరు. కానీ ఏదైనా టవల్ లేదా కూరగాయల బ్రష్‌తో ఆ వెంట్రుకల లాంటి నిర్మాణాన్ని తొలగించాలి. తరువాత శుభ్రంగా కడగాలి. అనంతరం ఆ తొక్కను తినవచ్చు. ఇలా కివి పండ్లను తొక్కతో సహా తింటే అనేక లాభాలను పొందవచ్చు. కివి పండ్లలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉ ంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, సురక్షితంగా ఉ ంచుతుంది. కివి పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా ఈ పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. ఈ పండ్లలో యాక్టినైడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసేందుకు సహాయ పడుతుంది. కనుక మాంసాహారం తిన్నప్పుడు కివి పండ్లను తింటే త్వరగా జీర్ణమవుతుంది.

**రోజుకు ఎన్ని తినాలి..?**

కివి పండ్లలో ఉండే ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండెపై పడే భారం తగ్గుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఒక కివి పండును తినేవారికి రక్తం పలుచగా మారి గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని తేలింది. కివి పండ్లలో ఉ ండే లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. కళ్ల సమస్యలు తగ్గుతాయి. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. కివి పండ్లను సాధారణంగా రోజుకు ఒకటి లేదా రెండు వరకు తినవచ్చు. వీటిని పొట్టుతో సహా తింటేనే అధిక మొత్తంలో ప్రయోజనాలు కలుగుతాయి.

# స్వీట్స్ తినకపోయినా షుగర్ లెవెల్స్ పెరుగుతున్నాయా..

## వైద్యులు ఏం చెబుతున్నారంటే..

ఇంటర్నెట్ డెస్క్: చాలా మంది తాము స్వీట్స్ తినకపోయినా షుగర్ లెవెల్స్ తగ్గట్లేదని ఆందోళన చెందుతూ ఉంటారు. దీనికి కారణం ఏంటో అర్థంకాక తలపట్టుకుని కూర్చుంటారు. దీనిపై వైద్యులు సవివరమైన సమాధానం ఇస్తున్నారు. స్వీట్స్ తినకపోతే షుగర్ పెరగదని అనుకోవడం లేదా డయాబెటిస్ కేవలం స్వీట్స్ వల్ల వస్తుందని భావించడం అపోహ మాత్రమేనని చెబుతున్నారు. వైద్యులు చెప్పేదాని ప్రకారం, స్వీట్స్ తినకపోయినా షుగర్ స్థాయిలు పెరుగుతాయి. గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే వైట్ బ్రెడ్, బంగాళదుంపలు, రిఫైన్డ్ పిండి పదార్థాలు ఉన్న ఆహారాలు తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో ఉండే చక్కెరలు, అనారోగ్యకర కొవ్వులు వంటివి కూడా షుగర్ లెవెల్స్ పెరగడానికి కారణం వీటితో పాటు శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం, ఒత్తిడి ఎక్కువ కావడం, నిద్రలేమి, స్టెరాయిడ్స్ వంటి ఔషధాలు వాడటం కూడా చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండేందుకు కారణమవుతాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్, బ్రాంకియల్ ఆస్తమా, కొన్ని ఆటో ఇమ్యూన్ రోగాలకు చికిత్సగా వాడే స్టెరాయిడ్స్ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. డిప్రెషన్‌కు చికిత్సగా వాడే ఔషధాలు, గర్భనిరోధక మాత్రలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపుతాయి ఒత్తిడి వల్ల పెరిగే కార్టిసాల్ స్థాయిలు కూడా అంతిమంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. నిద్రలేమి కారణంగా కార్టిసాల్ హార్మోన్ స్థాయి పెరిగి ఇన్సులిన్ సెన్సిటివిటీ తగ్గుతుంది. ఫలితంగా రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. కాబట్టి కేవలం స్వీట్స్ వల్లే షుగర్ పెరుగుతుందని అనుకోవడం తప్పని వైద్యులు చెబుతున్నారు. షుగర్‌పై నియంత్రణ పెంచుకోవాలంటే పోషకాహారం తినడం, క్రమం తప్పకుండా కసరత్తులు చేయడం, ఔషధాలను సమయానికి తీసుకోవడం వంటివి తప్పనిసరిగా చేయాలని చెబుతున్నారు.




## మోదీ జన్మదినం సందర్భంగా

# రక్తదాన శిబిరాలు




**నేటిసాక్షి, కరీంనగర్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్‌బ్యాంక్, బీజేపీ నాయకులు సంయుక్తంగా బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో దాదాపు 80 మంది, చొప్పదండి మండల కేంద్రంలో దాదాపు 30 మంది, గన్నేరువరం కేంద్రంలో దాదాపు 30 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, తమ ప్రియ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటారు. ఈ రక్తదాన శిబిరాల ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రక్త సరఫరా సుస్థిరంగా ఉ ండటం వల్ల అనేక రోగులకు అవసరమైన సమయంలో తక్షణ సహాయం అందించడం సులువు అయ్యిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి గుర్తు చేశారు. రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు, స్వచ్ఛంద రక్తదాతలకు ఆసుపత్రి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.





# పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వైదొలిగిందా?



ఆసియా కప్ 2025లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత జరిగిన 'నో హ్యాండ్‌షేక్' వివాదం చివరికి పాకిస్తాన్ టోర్నీ నుంచి వెళ్లిపోయేలా చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఆసియాకప్ లో భాగంగా యూఏఈతో జరగాల్సిన మ్యాచ్ కు ఆటగాళ్లు హాజరు కాలేదు. హోటల్లకే పరిమితమయ్యారు. అయితే బహిష్కరించినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు UAEలో T20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, UAE, ఒమన్, హాంకాం జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, UAE, ఒమన్ ఉన్నాయి. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్–పాక్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత, భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తోపాటు టీమ్ మొత్తం పాక్ ప్లేయర్లతో హ్యాండ్‌షేక్ చేయకపోవడం వివాదాస్పదమైంది. ఇది ICC కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు PCB ఆరోపించింది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ నే కరచాలనం చేయవద్దన్నారని PCB ఆగ్రహం వ్యక్తం చేసింది. PCB ICCకు ఫార్మల్ కంప్లైంట్ చేసి, పైక్రాఫ్ట్‌ను మొత్తం టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇక్కడే విషయం మరింత తీవ్రమైంది . PCB డిమాండ్‌ను ఆమోదించకపోతే UAEతో గ్రూప్ A మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేసింది. దానికి తగ్గట్లుగానే పాకిస్తాన్ ఆటగాళ్లు స్టేడియానికి రాలేదు. మ్యాచ్ జరగకపోతే UAE సూపర్ 4కు అర్హత సాధిస్తుంది. పాక్ ఎలిమినేట్ అవుతుంది. పాక్ మ్యాచ్ ఆడకపోవడం వల్ల భారీగా ఆర్థిక నష్టానికి గురి కానుంది. ఒక వేళ ఈ గ్రూప్ మ్యాచ్ ఆడితే.. పాకిస్తాన్ యూఏఈ కన్నా బలంగా ఉంది కానుక విజయం సాదించే అవకాశం ఉంది. ఆ తర్వాత మరోసారి పాకిస్తాన్ .. భారత్ తో తలపడాల్సిన పరిస్థితి వస్తుంది. దాన్ని ఎవాయిడ్ చేయడానికైనా బహిష్కరించాల్సిందేనని పాక్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది.

## పాకిస్థాన్ బెదిరింపులకు తలొగ్గిన ఐసీసీ


ఆసియా కప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చేసిన బెదిరింపులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనిపై టీమిండియా ఫ్యాన్స్ తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పాకిస్థాన్ డిమాండ్‌ను ఐసీసీ అంగీకరించింది. పాక్ మ్యాచులకు ఆండీ పైక్రాఫ్ట్‌ను ఐసీసీ దూరం పెట్టినట్లు తెలుస్తోంది. యూఏఈతో మ్యాచ్ కు రిఫరీగా రిచర్డ్‌సన్‌ను నియమించినట్లు సమాచారం. ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు కరచాలనం చేయడానికి నిరాకరించారని పాకిస్థాన్ ఆరోపించింది. దీనికి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ అనుమతి ఇచ్చారని పాకిస్థాన్ పేర్కొంది. దీంతో పీసీబీ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి, పైక్రాఫ్ట్‌ను మిగతా మ్యాచ్‌లకు రిఫరీగా నియమిస్తే తాము టోర్నమెంట్ నుంచి తప్పుకుంటామని హెచ్చరించింది. ఈ బెదిరింపులకు మొదట ఐసీసీ అంగీకరించనప్పటికీ.. పీసీబీ తన నిర్ణయంపై గట్టిగా నిలబడింది. ముఖ్యంగా యూఏఈతో జరగబోయే కీలక మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ బెదిరించింది. దీనితో పాటు, పాక్ ఆటగాళ్లు ప్రాక్టీస్ కోసం కూడా రావడం లేదని వార్తలు వచ్చాయి. ఒకవేళ పాకిస్థాన్ తప్పుకుంటే టోర్నమెంట్ నిర్వహణకు పెద్ద నష్టం, ఆర్థికంగా కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని భావించి, ఐసీసీ వెనక్కి తగ్గింది.ప్రస్తుతం పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లకు ఆండీ పైక్రాఫ్ట్ రిఫరీగా ఉండబోరని ఐసీసీ ప్రకటించింది. ఆయన స్థానంలో రిచీ రిచర్డ్‌సన్‌ను నియమించినట్లు సమాచారం. దీంతో పీసీబీ డిమాండ్లను ఐసీసీ అంగీకరించినట్లైంది. ఈ ప్రకటన తర్వాతే పాకిస్థాన్ ఆటగాళ్లు యూఏఈతో జరగబోయే మ్యాచ్ కోసం మైదానంలో ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టారు.ఐసీసీ ఛైర్మన్ జై షా పాకిస్థాన్ బెదిరింపులకు లొంగిపోవడం భారత అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. భారత క్రికెట్ బోర్డు కార్యదర్శి కూడా అయిన జై షా, ఇలాంటి వివాదాల పట్ల కఠినంగా వ్యవహరించకుండా, పీసీబీకి లొంగిపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పాకిస్థాన్ అనవసరమైన ఆరోపణలు, బెదిరింపులతో తమకు అనుకూలమైన నిర్ణయాలను రాబట్టుకుంటుందని వారు విమర్శిస్తున్నారు.

## రబాడాపై 3 నెలలు సస్పెన్షన్ చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి డోపింగ్ వివాదం కలకలం సృష్టించింది. నెదర్లాండ్స్ ఫాస్ట్ బౌలర్ వివియన్ కింగ్మాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మూడు నెలల నిషేధం విధించింది. డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత పదార్థం వాడినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం మే 12న యూఏఈతో జరిగిన ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ లీగ్ 2 వన్డే మ్యాచ్ అనంతరం నిర్వహించిన డోపింగ్ టెస్ట్‌లో కింగ్మా శాంపిల్‌లో బెంజోయ్లెకాగ్నిన్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు గుర్తించారు. ఇది కొకైన్‌కు సంబంధించిన ఒక మెటాబోలైట్, ఐసీసీ యాంటీ–డోపింగ్ కోడ్ ప్రకారం దీనిని డోపింగ్ పదార్థంగా పరిగణిస్తారు. కింగ్మా తన తప్పును అంగీకరించినప్పటికీ, ఈ పదార్థాన్ని మ్యాచ్ సమయంలో కాకుండా వ్యక్తిగత సందర్భంలో ఉపయోగించినట్లు వివరించాడు. ఐసీసీ ఈ వివరణను పరిగణనలోకి తీసుకుని, అతనిపై ఆగస్టు 15, 2025 నుంచి మూడు నెలల నిషేధాన్ని ప్రకటించింది. అయితే, ఐసీసీ ఆమోదించిన చికిత్సా కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా పూర్తి చేస్తే అతని నిషేధ కాలాన్ని ఒక నెలకు తగ్గించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, మే 12 తర్వాత కింగ్మా ఆడిన మ్యాచ్‌లలో అతని వ్యక్తిగత రికార్డులన్నీ రద్దు అవుతాయి. యూఏఈతో జరిగిన వన్డే, నేపాల్, స్కాట్లాండ్‌తో జరిగిన రెండు వన్డేలు, ఒక టీ20 మ్యాచ్‌లో అతను సాధించిన పరుగులు, వికెట్లు, క్యాచ్‌లు రికార్డుల నుంచి తొలగించనున్నారు.



## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన హార్దిక్ పాండ్యా



టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా? మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్–నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.



## ఒమన్‌తో మ్యాచ్‌కు టీమిండియాలో మార్పులు

డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్–4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనుకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణులు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్–4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.



## ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్–ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్–ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్–బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్–12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టెర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్ చోప్రాకు కోచ్‌గా వ్యవహరిస్తుండటం విశేషం.







# మోడీ జీవితంపై బయోపిక్

మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే –టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మదాబాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు– ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు– నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు– ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.




# వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

## శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీవల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు.తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు– సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు– తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు–ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు– చెప్పారు.

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు–లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు– తెలుస్తోంది.



# బర్ఫీ మూవీ సెట్‌లో దర్శకుడి తీరు బాధించింది

## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం. ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.



Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
18 సెప్టెంబర్2025


# 'పొగ'లు కక్కుతున్న..పొల్యూషన్..'చెక్'కింగ్ వెహికల్.!!

- జగిత్యాలలో 'ఆర్టీఏ-చెకింగ్ వెహికల్' నుంచి పొగలు
- చిన్న వాహనదారులకే కఠినం..
- అధికార వాహనాలకైతే డోంట్ కేరా.?
- ముందు మీ వాహనమే చెక్ చేసుకోండి 'సార్' జనం వ్యంగ్యాలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలో 'ఆర్టీఏ-చెకింగ్ వెహికల్' గురించి హాట్ టాపిక్ నడుస్తోంది.! పొల్యూషన్ చెకింగ్ వెహికల్ నుంచి 'పొగ'లు కక్కుకుంటూ రోడ్లపైన తిరుగుతోంటే..అది చూసి వెనుక వచ్చే వాహనదారులు..'సారూ..' పొల్యూషన్ సర్టిఫికెట్ లు మాకేనా .? ఏం మీకొద్దాంటూ..' బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. చెకింగ్ వెహికలే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా తిరుగుతోందని బయటపడింది. అంటే..పులిహోరలో పులి ఉండదన్నట్లే.. పొల్యూషన్ వాహనానికి సర్టిఫికేట్ ఉండదా? అని జనం ఘాటూగా మాట్లాడుకుంటున్నారు. చిన్న వాహనం యజమాని దగ్గర నుంచి ఐదు రూపాయలు తక్కువైనంత మాత్రాన ఫైన్ వేసే అధికారులు..తమ వాహనం మీద మాత్రం నిర్లక్ష్యంగా వహించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.'వాహనం మీద బోర్డు వేసుకుంటే చాలు.. రూల్స్ వర్తించవా?' అంటూ ముసిముసి నవ్వులు నవ్వుతున్నారు. టీ స్టాళ్లు, పాన్ షాపులు, అడ్డాల దగ్గర ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. 'చెకింగ్ వాహనం ముందు సర్టిఫికేట్ చూపించాలి.. ఆ తర్వాత మాకు చెప్పాల'ని ఆటో వాళ్లు గుసగుసలాడుతున్నారు. ఇప్పుడు 'ఆర్టీఏ అధికారులు' ఫైన్ ఎవరికి వేస్తారు.? పొగలు కక్కుతున్న వెహికల్ నిర్వాహకులకా.? వెహికల్ ఓనర్లకా.? లేక లైట్ తీసుకుంటరా.? మళ్లీ ఈ 'పొగ'లు కక్కే వెహికల్ ను జనాలు చూసి 'చెక్'చేసేంతవరకు వేచిచూడక తప్పదు.!!

# శిల్పకళా.. వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ



- బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్
- జగిత్యాల జిల్లా సమీకృత భవనంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**నేటి సాక్షి -జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయంలో బుధవారం శిల్పకళ, వాస్తు శిల్పి మూలపురుషుడు విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## విశ్వకర్మ చిత్రపటానికి నివాళులు

ఈ సందర్భంగా బిసి కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కళలు, శిల్పకళకు ప్రతీక

ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ, విశ్వకర్మ జయంతి అనేది కళలు, శిల్పకళ, వాస్తుశిల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన సృష్టికర్తగా నిలిచారని, అందుకే ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, ఫ్యాక్టరీ కార్మికులు ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆధునిక సమాజానికి సందేశం

నేటి ఆధునిక ప్రపంచంలో ఇంజనీర్లు, యంత్రాల రూపకర్తలు, సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా భావించాలని ఆయన సూచించారు. శారీరక శ్రమకు, సృజనాత్మకతకు, వృత్తిపరమైన నైపుణ్యానికి గౌరవం ఇవ్వడం ద్వారా మన పనిలో విజయాలు సాధించవచ్చని వివరించారు.

## దైవికత, సృజనాత్మకతకు ప్రాధాన్యం

విశ్వకర్మ ఆశీస్సులతో మన పనులు దైవికమైనవి, సృజనాత్మకమైనవి, సమాజానికి ఉపయోగపడేవి కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జీవితంలో జ్ఞానం, సృజనాత్మకత, శ్రమ యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ వేడుకలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్, బిసి సంక్షేమ అధికారిణి జి. సునీతతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన బిసి కమిషన్ ఛైర్మన్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల కలెక్టరేట్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## జాతీయ పతాకావిష్కరణ - గౌరవ వందనం

పతాకావిష్కరణ అనంతరం రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలన అంటే ప్రజలకు సమీపంగా, పారదర్శకంగా, సత్వరంగా సేవలందించడమేనని పేర్కొన్నారు.

## స్వాగతం - సత్కారం

ప్రజాపాలన కార్యక్రమానికి రాకముందు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత కలిసి ఛైర్మన్ జి. నిరంజన్‌కు పూల మొక్క అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

## జగిత్యాల జిల్లా ప్రగతి నివేదిక

ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రగతి నివేదికను ఛైర్మన్ సమగ్రంగా వివరించారు. జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపునిచ్చారు. వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొని వేడుకలను వైభవోపేతంగా మార్చారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'ప్రజా పాలన దినోత్సవం'



- అమరులైన వీరులకు కళాశాల సిబ్బంది సంతాపం ప్రకటించారు.

**నేటి సాక్షి - మెట్ పల్లి( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం రోజున ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఎగురవేశారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్,1948 సంవత్సరం సెప్టెంబర్ 17 వ తేదీన చేసిన సైనిక చర్య వల్ల హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యిందని గుర్తు చేస్తూ, తెలంగాణ విమోచన సందర్భంగా అమరులైన వీరులకు కళాశాల సిబ్బంది సంతాపం ప్రకటించారు. ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్ లతో పాటు బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ గా ..

## గోవర్ధన్ నాయి



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :** మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ గా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ నాయిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా గోవర్ధన్ నాయి అందుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ నాయి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కో ఆర్డినేటర్ గా నియమించినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, టి పి సి సి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివాంత్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్ అహ్మద్, పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు గోవర్ధన్ నాయి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అహర్నిశలు పాటు పాడడంతో పాటు తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గోవర్ధన్ నాయి అన్నారు.

# జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కాళికాదేవి గుడి దగ్గర శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు భక్తుల ఆధ్వర్యం లో ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండలం విశ్వకర్మ సంఘం సభ్యులు శాంతి, మోనాచారి, నారాయణ వెంకటేష్, కుమ్మరి వెంకట్ రాములు, మోనేష్, వెంకట్, భారత్, నవీన్ చారి, బన్నీ, మోనేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉమేష్ కుమార్



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండల కేంద్రానికి చెందిన ఉమేష్ కుమార్ భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నిక పట్ల దన్వాడ మండల బిజెపి పార్టీ నాయకులు మాకం సురేందర్, పి.రామచంద్రయ్య, గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు బిజెపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# కోరుట్ల ఎంపీడీఓ ఆఫీసులో ప్రజా పాలన దినోత్సవం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో సత్యనారాయణ Dy. EE PR, కార్యాలయ పర్యవేక్షకులు చక్రధర్,అదనపు కార్యక్రమ అధికారి మమత, బాబు జాన్, కంప్యూటర్ ఆపరేటర్ డి.రాజేందర్, మధు, మాధవి, సునీత, జాన్సీ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఎం.ఏ.వై. 2.0 అంగీకార్ పోస్టర్ ను ఆవిష్కరించిన కమిషనర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పోస్టర్లను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పి.ఎం.ఏ.వై. అర్బన్ ఆవాస్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పై ప్రజల్లో అంగీకార్ ప్రోగ్రాం ద్వారా అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు పి.ఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ప్రభుత్వం సబ్సిడీతో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హౌసింగ్ డి.ఈ. మోహనరావు, పి.ఎం.ఏ.వై. ప్రతినిధులు డాక్టర్ కాటమరాజు, సంధ్య, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ లు సంతోష్, వినోద్, రాజేష్, ఆమెనీటి సెక్రటరీలు హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో ఘనంగా పవిత్రాల ఊరేగింపు..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పవిత్రోత్సవాల్లో రెండవ రోజున పవిత్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలోని మూల మూర్తితో పాటు పరివార దేవతా మూర్తులకు సమర్పించే పవిత్రాలను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, ఆయన సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మంజుల దంపతులతో ఇతర కుటుంబ సభ్యులు పవిత్ర మాలలను ఊరేగింపుగా తీసుకువచ్చి యాగ శాలలోని వేద పండితులకు సమర్పించారు.

**కనువిందుగా స్నపన తిరుమంజనం..!:** పవిత్రోత్సవాల్లో రెండవ రోజైన బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనంను నిర్వహించారు. పాలు, పెరుగు, పంచామృతం, పసుపు, కుంకుమ, చందనం వంటి సుగంధ భరిత ద్రవ్యాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లును అభిషేకించారు. ఆలయంలో జరిగే తిరుమంజనంను భక్తులు కనులారా వీక్షించి భక్తితో నమస్కరించారు.

# పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా జాతీయ పతాకావిష్కరణ జరిగింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన అనేది ప్రతి పౌరునికి సమానంగా న్యాయం, భద్రత, సేవలు అందించడమేనని అన్నారు. పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని, పారదర్శకతతో తమ విధులు నిర్వర్తించాలనీ సూచించారు. సమాజ శాంతి భద్రతలతో పాటు ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ప్రతి పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, ఆర్ఐలు కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్త్‌కేర్‌లో నూతన యుగాన్ని ఆవిష్కరిస్తున్న రోబోటిక్స్



**అపోలో యూనివర్శిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 16: ది అపోలో యూనివర్శిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో "రోబోటిక్స్ యూజింగ్ ఆర్డువినో అండ్ యాప్ డెవలప్‌మెంట్" పై రెండు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రోబోటిక్స్ ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతోంది. 25 ఏళ్ల కిందట ఎవ్వరూ ఊహించనిది, ఈ రోజు రోబోలు సాధిస్తున్నారు. నేటి విద్యార్థులు రేపటి ప్రొఫెషనల్స్‌గా రోబోటిక్స్‌లో కొత్త దిశలను ఆవిష్కరించాలి" పిలుపునిచ్చారు. రోబోలు తొలుత ఆసుపత్రుల నిర్వహణ కోసం వినియోగించేవారని, ఇప్పుడు అవి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని డాక్టర్ భట్ అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 11 అపోలో ఆసుపత్రుల్లో రోబోటిక్ వైద్యం అందుబాటులో ఉందని, మందులు అందించడం నుంచి శస్త్రచికిత్సల వరకు, అత్యంత క్లిష్టమైన బ్రెయిన్ సర్జరీలను కూడా రోబోలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. డాక్టర్లు చేయలేని క్లిష్ట పనులను కూడా రోబోలు ఖచ్చితత్వంతో చేయగలుగుతున్నాయని, భవిష్యత్తులో రోబోటిక్స్ వైద్యరంగానికే కాక సమాజంలోని అన్ని రంగాలకు విస్తరించనుంది" అని వివరించారు. ఈ వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్‌గా హాజరైన ఆదిపరాశక్తి ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ సత్యకుమార్ విద్యార్థులకు రోబోల నిర్మాణం, పనితీరు, భవిష్యత్‌లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ డి. జగదీషన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, కోఆర్డినేటర్లు డాక్టర్ శ్రీరామన్, డాక్టర్ సంగీతా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనమహోత్సవం



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** జగిత్యాల జిల్లా అటవీ శాఖ, జిల్లా యువజన క్రీడావిభాగం, N.S.S. ఆధ్వర్యంలో కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'వనమహోత్సవ కార్యక్రమన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని" ఏక్ పేడ్ మాకే నామ్" అనే పేరుతో ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటే భాధ్యతను తీసుకోవాలని, రాబోయే తరాల్ని ప్రకృతి వైపరిత్యాల నుండి రక్షించేవి చెట్లేనని, కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన ప్రాణవాయువువును అందించేది చెట్లేనని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే భాధ్యత ప్రతి విద్యార్థి విధిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో లు. సురేష్ రావ్ (కోరుట్ల), అరుణ్ కుమార్ (మెట్ పల్లి), చైతన్య శ్రీ F.R.O, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల కోఆర్డినేటర్ రాజకుమార్ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విధ్యార్థులు తదితరులు పాల్గొని వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించింది

- **మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**
- **జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :** తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పాలమూరు జిల్లా డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ స్వేచ్ఛ స్వతంత్రాలను ప్రసాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మరియు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
18 సెప్టెంబర్2025


# దేవరకద్రలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బుధవారం దేశ ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు.దేవరకద్ర బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు అధ్యక్షతన జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు యజ్ఞం భూపాల్ రెడ్డి, దేవన్నసాగర్, జగన్నాథ్ రెడ్డి, చంద్రశేఖర్ , రాచాల రాజు, కొండా వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, కొండ నాగిరెడ్డి, అంజన్ , శ్రీశైలం చారి, అశోక్ సాగర్, అరుణ్, పులి వీరేష్,కుమ్మరి శ్రీనివాసులు, మాసిరెడ్డి, గోవిందు, కృష్ణారెడ్డి, బాదం ప్రవీణ్, గోపాల్,కుర్వ రాజు, రమేష్, కురుమయ్య, దేవేందర్, దామోదర్, నరేష్, విజయ్, డోలు మల్లేష్,రాజు, జైపాల్ రెడ్డి, వడ్ల నవీన్ చారి, వీరేష్, ముఖ్య నాయకులు, వివిధ మోర్చా కార్యదర్శులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17 :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భముగా, రాచరిక వ్యవస్థనుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికి అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు మరియు స్వాతంత్ర్య సమరయోధులందరికీ ఆయన నివాళులు అర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హాజరైన గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులు, కళాకారులు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.భారత దేశానికి స్వాతంత్ర్య0 వచ్చే నాటికి దేశంలో 562 సంస్థానాలు ఉన్నాయనీ, వాటిలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమైనా జునాఘడ్, కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాలేదనీ, అప్పట్లో తెలంగాణ మొత్తం ప్రాంతం మహారాష్ట్ర, కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలు హైదరాబాద్ సంస్థానం నిజాం పరిపాలనలో ఉండేదనీ ఆయన తెలిపారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారన్నారు. ప్రజలపై రజాకార్ల, భూస్వాముల దాడులు పెరిగిన నేపథ్యంలో భారత దేశం లో కలవాలని తెలంగాణ ప్రజల కోరిక మేరకు అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,హోంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయభారం పంపారని,తమ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో పేరిట భారత సైన్యం రంగంలోకి దిగగా, ఓవైపు సాయుధ పోరాటం, మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమీ లేక అప్పటి నిజాం 1948 సెప్టెంబర్ 17 న భారత యూనియన్ లో చేరుతానని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు. నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్య%శీ% మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారని, ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందనీ, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజాపాలనకు అంకురార్పణ చేసి డిసెంబర్ 28, 2023 నుండి జనవరి 6, 2024 వరకు ప్రభుత్వ హామీల అమలుకు జిల్లాలోని అన్ని గ్రామాలలో, వార్డులలో సభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల నుండి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 1 లక్ష 70 వేల 482 దరఖాస్తులు స్వీకరించి వచ్చిన ధరఖాస్తులన్నింటినీ పరిశీలించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ 9 డిసెంబర్ 2023 నుండి ఆర్టీసీ నడిపే బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని, ఈ పథకం కింద నారాయణపేట జిల్లాలో ఇప్పటి వరకు 187 లక్షల 47 వేల మంది మహిళలు ప్రయాణించగా 88 కోట్ల 14 లక్షల రూపాయలు మహిళలకు ఆదా జరిగిందని,ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో రాష్ట్ర మహిళల్లో సంతోషం నింపిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించడం ప్రారంభించిందని, అర్హులైన 69,808 మంది లబ్దిదారులకు 1,83,969 సిలిండర్లను సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరిగిందని,ఈ పథకం ద్వారా రూ.4.66 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిర్ణయం మేరకు ఏప్రిల్ మాసము నుండి బియ్యం ఆహార భద్రత కార్డులకు సరఫరా చేయబడిందనీ, సెప్టెంబర్ -2025 మాసములో ప్రజా పంపిణీ ద్వారా జిల్లాలో ఉన్న రేషన్ కార్డు దారులకు ఉచితంగా కుటుంబంలోని ప్రతి సభ్యుడికి నెలకి 6 కిలోల చొప్పున, మొత్తం 1,61,719 ఆహార భద్రత కార్డు లబ్ది దారులకు 3808.178 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణి చేయడం జరుగుతుందన్నారు. 1,40,894 టన్నుల సన్నవరి ధాన్యానికి గాను క్వింటాలుకు రూ. 500/- చొప్పున బోనస్ ను 70.44 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమచేయడం జరుగుతుందనీ మంత్రి చెప్పారు.

కొత్త రేషన్ కార్డు మరియు కుటుంబ సభ్యుల నమోదు కోసం కులగణన, ప్రజాపాలన మరియు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 2025 వ సంవత్సరంలో 23,411 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని, 50,938 మంది లబ్దిదారులను రేషన్ కార్డులో చేర్చడం జరిగిందన్నారు.రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా నారాయణపేట జిల్లా లో జిల్లా మహిళా సమాఖ్య ఆద్వర్యంలో 35 వేల లీటర్ల పెట్రోల్, డీజిల్ నిల్వ సామర్థ్యంతో పెట్రోల్ బంక్ ను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే నారాయణపేట శివారులోని సింగారం మలుపు దారి వద్ద రూ.1.30 కోట్ల తో ప్రారంభి0చబడి పూర్తిగా మహిళలచే విజయవంతంగా నడుప బడుచున్నదని, ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ లను అమ్మగా రూ.15.02 లక్షల లాభం వచ్చిందన్నారు. స్వయం సహాయక బృందాలకు జిల్లా నందు 4 కొత్త బస్సులు దామరగిద్ద, కోస్గి, మక్తల్, నర్వ రూట్ల యందు మంజూరు కావడం జరిగిందన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా రెండు వందల యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ ని వినియోగించుకొనే గృహాలకు ఉచిత విద్యుత్ ను అందించడం ప్రధాన లక్ష్యమని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు విద్యుత్ శాఖ వారు '0' బిల్లులు జారీ చేస్తారన్నారు. మార్చ్ 1, 2024 నుండి గృహ జ్యోతి సున్నా బిల్లుల జారీ ప్రారంభం అయిందని, జిల్లాలో మెత్తం 1,27,100 గృహ సర్వీసులు ఉండగా, వీటిలో సెప్టెంబర్ నెలకు గాను 80,795 గృహ వినియోగదారులు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్తుని 2.22 కోట్లు సబ్సిడీ తో లబ్దిచెందుతున్నారని మంత్రి తెలిపారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో, ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకూ రైతుల రుణాలను మాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, 2 లక్షల రూపాయల వరకూ ఏకకాలంలో రుణం మాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండుగ జరుపుకుంటున్నారని ఆయన చెప్పారు.జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 65 వేల 631 మంది రైతన్నలకు 574 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయడం జరిగిందని, రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున వానాకాలం 2025 గాను 1,79,154 మంది రైతులకు 260.56 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు, ప్రజలకు ఎన్నో సమస్యలు సృష్టిస్తున్న ధరణి పోర్టల్ ను మార్చేసి భూభారతి ద్వారా ఇబ్బందులు తొలగించాలని ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత పటిష్ట పరిచి గతంలో ఉన్న 5 లక్షల కవరేజీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ఈ పథకం వల్ల నారాయణపేట జిల్లాలో ఇప్పటివరకు 19 వేల 146 మంది పేదలు చికిత్స పొందినట్లు ఆయన వివరించారు. ఈ పథకం కింద ప్రభుత్వము 51 కోట్ల 89 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకంలో ప్రజాపాలనలో వచ్చిన మొత్తం అప్లికేషన్స్ 1,48,780, ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 5.00 లక్షల పూర్తి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటివరకు మొత్తం 16.17 కోట్లు లబ్ధిదారుని ఖాతాలలో జమచేయడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో (6) మండల కేంద్రాలలో కోస్గి, మద్దూర్, దామరగిద్ద, నారాయణపేట, ధన్వాడ, మరియు మక్తల్ లో నమూనా గృహములు మంజూరు కాబడినవి, ఇందులో (05) నమూనా గృహాలు పూర్తయినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి శ్రీ.ఎ.రేవంత్ రెడ్డి కరువు పీడిత ప్రాంతాలైన నారాయణపేట మరియు కోడంగల్ నియోజకవర్గాల్లోని 1,00,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు మరియు త్రాగు నీరు అందించేందుకు నారాయణపేట %-% కోడంగల్ ఎత్తిపోతల పథకంను రూ.2,945 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం వివిధ పనులు పురోగతిలో ఉన్నాయనీ, కొత్తగా ప్రతిపాదించిన నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మక్తల్, నారాయణపేట, మరియు కొడంగల్ నియోజక వర్గాల్లో మొత్తం 1,00,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించారనీ ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం నారాయణపేట, దామరగిద్ద, ఉట్కూర్, మరియు మక్తల్ మండలాల్లోని పలు గ్రామాల్లో భూసేకరణ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఈ పథకం సాగునీటి అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందన్నారు.నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో రెండు ప్యాకేజీల భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 3 దశలలో పంప్ హౌస్‌లు, అప్రోచ్ ఛానెల్‌లు, ప్రెజర్ మెయిన్‌లు, డెలివరీ సిస్టర్న్లు మరియు లీడ్ ఛానెల్‌ల కోసం జిల్లా భూసేకరణ కలెక్టర్ కు సమర్పించడం జరిగిందని, మక్తల్, ఉట్కూర్, నారాయణపేట & దామరగిద్ద మండలాల్లోని 21 గ్రామాలకు ఫిబ్రవరి మార్చ్ 2025లో ప్రాథమిక నోటిఫికేషన్‌లు ప్రచురించబడ్డాయనీ, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు కూడా పరిష్కరించబడ్డాయనీ చెప్పారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషిచేస్తున్న పోలీసు యంత్రాంగానికి, వైద్యులకు, పారిశుద్ధ్య కార్మికులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం అవసరమని కోరారు. చివరగా జిల్లా ప్రజలందరికి మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి తెలంగాణా ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కరరావు కు ఘన సత్కారం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కర్ రావును అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ రాష్ట్ర సాంకేతిక విద్య కార్యదర్శి డా. ఎన్. బాలసుబ్రహ్మణ్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఉన్నత విద్యా రంగంలో ప్రొఫెసర్ విజయ భాస్కరరావు విశిష్టమైన కృషి, సాంకేతిక విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో మరింత బలపడుతుందని, విద్యా సంస్కరణలు, నాణ్యతా వృద్ధి, జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం సాధించడంలో కీలకపాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17:**నిజాంల రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన వేడుకలు జరిగాయి. తహసిల్దార్ ముప్పు కృష్ణ మండల కార్యాలయం ఆవరణంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించి. అనంతరం తహసిల్దార్ ముప్పు కృష్ణ జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పసరగొండ రవి, గ్రామపంచాయతీ లో కార్యదర్శి ధర్మేందర్, పి హెచ్ సి లో డాక్టర్ ఆచార్య, వ్యవసాయ కార్యాలయంలో బన్న రజిత,జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ఏపీఎం సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, ఆర్ఐ చామంతి, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, లక్ష్మణామూర్తి, వ్యవసాయ కార్యాలయం సిబ్బంది ఏఈఓ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎమ్,ఆశా వర్కర్లు,తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జయంతి వేడుకలు

**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కే.నరసన్న గౌడ్**



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17, ( ఇమామ్ సాబ్ ) :** మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కే నర్సంగౌడ్ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తల ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మరికల్ మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, పేట జిల్లా నాయకులు బండ గుండ భాస్కర్ రెడ్డి,రాజేష్ కుమార్, రమేష్, మహేష్ శెట్టి, వై డి గుప్తా, సత్యనారాయణ స్వామి, మహేష్, నిఖిల్, ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి, మరికల్ గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్, సురేందర్ గౌడ్, ల్యాబ్ నరసింహ,, శ్రీరాములు, శరత్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



- హాజరైన దేవరకద్ర బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం 1947 లో వచ్చిన మన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం రాలేదని నిజాం మరియు పెత్తందార్ల పరిపాలన పరిపాలనలో ఎన్నో బలి దానాల తర్వాత స్వాతంత్రం వచ్చిందని అన్నారు. నిజాం పరిపాలనలో ఎన్నో ఆత్మబలి దానాలు బైరాన్ పల్లి సంఘటనలో ఒకేసారి 150 మందిని కాల్చి చంపిన తర్వాత తెలంగాణ ప్రజలు మమేకమై ఉద్యమం చేపట్టి నిజాంపై తిరగబడితే సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో అనంతరం సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానానికి విమోచనం కల్పించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా ప్రకటించలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో మూడు సంవత్సరాల నుండి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం జరుపుతుందన్నారు. ఈరోజు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ విమోచన దినోత్సవం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల అధ్యక్షుడు గుటం శ్రీను, భూత్పూర్ పట్టణ అధ్యక్షులు ముత్యాల నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు గాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి , రవీందర్ రెడ్డి, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఫారక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యయ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ బోరెల్లి రాజు, శివలింగం, మల్లికార్జున్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, సత్యం , పట్టణ జనరల్ సెక్రెటరీ అనుప రాజుగారు, గడ్డం విజయ్ లతోపాటు బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి :** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ హాజరై విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

## విఠలేశ్వర ఆలయంలో శంకర్‌పల్లి బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లి బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పట్టణ పరిధిలోని విట్టలేశ్వర ఆలయంలో గల హనుమాన్ కి ప్రత్యేక పూజలు చేశారు. మోదీ నాయకత్వంలో దేశం ఇంకా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు కాశీనాథ్, వీరప్ప, పండిత్ రావు గౌడ్, ప్రవీణ్, వెంకటేష్, రాజేష్ గౌడ్ ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్, తదితర మండలాల్లోని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని స్థానిక సిఐ కార్యాలయంలో జాతీయ జెండాను మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్, మరికల్ గ్రంథాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలలో, ప్రభుత్వ పాఠశాలలో మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎగరవేశారు. ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగరవేశారు.

# 'పోషణ్ బీ..పడాయి బీ' శిక్షణా కార్యక్రమాలు పూర్తి

- అయిలాపూర్ రైతువేదికలో ప్రత్యేక శిక్షణ
- కోరుట్ల రూరల్.. మల్లాపూర్ మండలాల అంగన్వాడీలు హాజరు




**నేటి సాక్షి - కోరుట్ల/మల్లాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** బాలల సంపూర్ణ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. వాటిలో భాగంగానే 'పోషణ్ బీ- పడాయి బీ' కార్యక్రమాన్ని అంగన్వాడీ స్థాయిలో విజయవంతం చేసేందుకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి. సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు కోరుట్ల రూరల్ మండలం, మల్లాపూర్ మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు అయిలాపూర్ రైతు వేదికలో నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణను సీడీపీఓ కె. మణెమ్మ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

### అంగన్వాడీ టీచర్లకు విస్తృత అవగాహన

ఈ శిక్షణలో 0-6 సంవత్సరాల పిల్లల శారీరక, మానసిక, విద్యా అభివృద్ధిపై టీచర్లకు విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా 0-3 సంవత్సరాల పిల్లలకు 'నవచేతన' ప్లే బేస్డ్ లెర్నింగ్ ద్వారా బోధన, 3-6 సంవత్సరాల పిల్లలకు 'ఆధార్శిలా' సమూహ కార్యకలాపాలు ఎంతగానో దోహదం చేస్తాయని నిపుణులు వివరించారు. అదేవిధంగా ప్రారంభ బాల్య ప్రేరణ కోసం గృహ సందర్శనలు, సంరక్షకుల శిక్షణ, తల్లిదండ్రుల అవగాహన చాలా కీలకమని సూచించారు.శిక్షణలో భాగంగా నవచేతనలోని 140 యాక్టివిటీలను అంగన్వాడీ టీచర్లు ప్రాక్టికల్ రూపంలో నేర్చుకున్నారు. అభివృద్ధి రంగాల పరిచయం, 1000 రోజుల ప్రాధాన్యం (గర్భం నుంచి రెండేళ్ల వయసు వరకు), తల్లిపాల అవసరం, నవజాత శిశువుల సంరక్షణ, 0-5 సంవత్సరాల పిల్లల బరువుల కొలతలు, వేస్ట్ మెటీరియల్‌తో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ విధానాలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి.అంగన్వాడీ టీచర్లు చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలని, వారికిచ్చే శిక్షణ సమాజానికి ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణలో కోరుట్ల, మల్లాపూర్ మండలాల అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు స్రవంతి, శంకరమ్మ, డీఈఓ మహేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మేరిగ లీలావతమ్మ కు ఘనంగా నివాళులు



- మేరిగ లీలావతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్స్ మేరిగ వేణుగోపాల్ రాజు, మేరిగ వాసుదేవ రాజు మాతృమూర్తి మేరిగ లీలావతమ్మ ఇటీవల మృతి చెందారు బుధవారం తిమ్మరాజుపల్లిలోని స్వగృహంలో లీలావతమ్మ తమ్ముడు న్యాయ వాది లీలాకృష్ణ ఆధ్వర్యంలో ఆమె కర్మక్రియలు నిర్వహించారు ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తో పాటు పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వేణుగోపాల్ రాజు, వాసుదేవ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కోలాటాలు, చెక్క భజనలు, అన్నమాచార్య ప్రాజెక్టు బృందం ఆమూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు ఈ కార్యక్రమంలో మేరిగ మధుసూదన రావు, మేరిగ బాలాజీ,మేరిగ డాక్టర్ రాజేష్ కుమార్,డిటి చిన్నబ్బ,మన్మధరావు, కుమారులు వాసుదేవ రాజు, వేణుగోపాల్ రాజు,.. మేరిగ తారకరాము, ముని భాస్కర్ రెడ్డి,ఓ మునిరత్నం నాయుడు,తానికొండ నరసింహులు నాయుడు, శాంతి ఆశ్రమం పీఠాధిపతి వెంకట రెడ్డి,కె శ్యాం ప్రసాద్,యం పరమానందం,రమణమ్మ, బాలాజీ, నాగేశ్వరరావు బంధుమిత్రులు అధికసంఖ్యలో ప్రజలు ఉత్తర క్రియలల్లోపాల్గొన్నారు

# నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ శిక్షణ ఉద్దేశం

### పెద్దరాజమూర్ లో ఉల్లాస్ శిక్షణ



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :** నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ శిక్షణ ముఖ్య ఉద్దేశమని వక్తలు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎం పి యు పి ఎస్ పాఠశాలలో బుధవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా 15 సంవత్సరం పైబడి పాఠశాలకు దూరమైన వారిని గుర్తించి వారికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి నిర్వహించిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్ స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు శంకర్, ఏ ఏ పి సి చైర్మన్ మంగమ్మ, ఉల్లాస్ విద్యా వాలంటీర్లు సృజన, వేణు, మాధవి, సరిత, స్వాతి, పద్మ, సరోజా తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
18 సెప్టెంబర్2025


# విమోచనా కాదు,విముక్తి కాదు,ముమ్మాటికీ విద్రోహ దినమే




- **1948 సెప్టెంబర్ 17తెలంగాణ విమోచనా కాదు,విముక్తి కాదు,ముమ్మాటికీ విద్రోహ దినమే - పి డి ఎస్ యు**

**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 17 :** 1948 సెప్టెంబర్ 17తెలంగాణ విమోచనా కాదు,విముక్తి కాదు,ముమ్మాటికీ విద్రోహ దినమేఈ సందర్భంగా పి డి ఎస్ యు హైదరాబాద్ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ నీ కాల్మొక్త బాంచన్ అన్న గొంతులే పిక్కటిల్లాయి. వెట్టిచాకిరి చేసిన చేతులే గుతుపలను అందుకున్నాయి అని ఆయన అన్నారు . భూమికోసం, భూక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తుర్లు చిందించిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానిది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా తెలంగాణలో 3 వేల గ్రామాలు విముక్తిని పొందాయి. అని ఆయన అన్నారు. 10 లక్షల ఎకరాల భూములను నిరుపేద ప్రజలు దున్నుకున్నారు. దున్నే వానిదే భూమి నినాదాన్ని ఎత్తిపట్టిన సాయుధ రైతాంగ పోరాటం ఉప్పెనలా కొనసాగుతున్న తరుణంలో నెహ్రూ పటేల్ సైన్యాలు నిజాంతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా సైనిక చర్యను చేపట్టింది. వేలాది మంది ఉద్యమకారులను తమ కర్కశ మరతుపాకులతో కాల్చి వేసింది. తెలంగాణ మట్టి మొత్తం నెత్తుటి ముద్దయ్యింది. ఆ నెత్తుటి ముద్ద సాక్షిగా తెలంగాణ ప్రజలు శపథం బూనారు. తమ వెట్టిచాకిరి పూర్తిగా పోవాలన్నా, బానిస సంకెళ్ళు తొలగిపోవాలన్నా సాయుధ పోరాటమే ఏకైక మార్గమని విశ్వసించారు. బడా బూర్జువా, బడా భూస్వామ్య, జమిందారీ, దొరల పాలన అంతం అయ్యేంత వరకు పోరు చేయక తప్పదన్నారు. ఆ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని నేటికి తెలంగాణ ప్రజలు ఉద్యమిస్తూనే వున్నారు అని ఆయన అన్నారు కానీ నాటి వీరోచిత పోరాటానికి తిలోదకాలిచ్చి కొంత మంది ఉద్యమకారులు తెలంగాణకు విమోచన వచ్చిందనీ, విముక్తి లభించిందని వక్రభాష్యాలు చెబుతున్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నా నేడు దోపిడీకి గురవుతునే వున్నాయి. నాడు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు దొరల పాలయింది. నాడు కొట్లా సాధించుకున్న పది లక్షల ఎకరాల భూములను తిరిగి దొరల పాలవుతున్నది. చట్టాలు వారికి చుట్టాలుగా, కోర్టులు వారికి ఎర్ర తివాచీలుగా మారుతున్నాయి అని ఆయన అన్నారు. పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారు. భూములు అన్యాక్రాంత మవుతున్నాయి. తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వంకోసం, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతూనే వున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపింది. పటేల్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. మధ్య భారతంలో ఆదివాసీలపైనా, ఉద్యమకారులపైన కాల్పులకు తెగబడుతోంది. వందల వేల మందిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపుతున్నది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని స్వేచ్ఛను, ప్రశ్నించే గొంతులను, మానవ హక్కులను, పౌర హక్కులను కాలరాచివేస్తోంది. ఏనాడూ తెలంగాణ పోరాటంలో పాల్గొనని బిజెపి తామే తెలంగాణ సాధించినట్లు దొంగ ఫోజులు పెడుతోంది అని ఆయన అన్నారు. బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ–ముస్లిం ల మధ్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తోంది. మతోన్మాద శక్తులు చేసే ఈ దుష్ప్రచారాన్ని నేటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామిక తిప్పికొట్టాలని సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తుంది. ఈ పిలుపులో భాగంగా ఈ రోజు సెప్టెంబర్ 17 : ముమ్మాటికీ విద్రోహదినమే అని నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తోంది అని ఆయన అన్నారు ఈ రోజు హైదరాబాద్, రాంనగర్ చౌరస్తా లో జరిగిన నిరసన కార్యక్రమంలో పి డి ఎస్ యు హైదరాబాద్ కార్యదర్శి గణేష్, వెంకటేష్, శైలు, మధు, రవి, స్వాతి, అరుణ, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం

- **కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం**

**నేటి సాక్షి,(కె గంగాధర్)పెగడపల్లి :** తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాములు గౌడ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ స్వేచ్ఛ స్వతంత్రాలను ప్రసాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి రాజకుమార్, కస్తూరి మల్లేశం, ఓరుగల శ్రీనివాస్,చెట్ల కిషన్, భాస్కర్,ముంజ మహిపాల్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు



## నిర్వహించిన చిలుకూరు మండల బిజెపి

**నేటి సాక్షి ..చిలుకూరు :** భారతీయ జనతా పార్టీ సేవ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర పార్టీల సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల తో ఈరోజు చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు కోదారు సుదర్శన్, కొండా భూషయ్య, బాలబోయిన వెంకటి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నైజాం కు వ్యతిరేకంగా పోరాడిన విమోచన అమరవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమా అతిథిగా జిల్లా పార్టీ నాయకులు చిలుకూరి శ్రీనివాస్ విచ్చేసినారు విశ్వకర్మ జయంతి మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కూడా జరిపినారు గౌరవ ప్రధానమంత్రి గారి జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు మహేష్ ప్రధాన కార్యదర్శిలు కొండా శీను, రామినేని నరసింహా వర్మ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిప్పిరిశెట్టి బసవయ్య, ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్, సీనియర్ నాయకులు కట్టెకోల వెంకన్న, కోదారు రాము, మునుగంటి నాగచారి, సోషల్ మీడియా కన్వీనర్ బుడిగ వీరబాబు, మండల పార్టీ నాయకులు బుడిగ సురేష్, కందరబోయిన సైదులు, మేకపోతుల నవీన్, ఆతుకూరి కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ పూజ, హెూమము కార్యక్రమాలను నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,కోశాధికారి గట్టుపెల్లి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు సంకోజి అశోక్,పురోహితులు గట్టుపెల్లి రమేష్ కుమార్, పిప్పోజీ మహేందర్ బాబు, చింతల అజయ్ కుమార్ సంఘ సభ్యులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో. రాయికల్ పట్టణంలోని మండల స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగానిర్వహించారు. విశ్వకర్మ భగవానునికి సభ్యులు విశేష పూజాలు చేసిన అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు



మూగలసంజీవచారి, కార్యదర్శి తొగిటి గోపి, పొలాససింహచారి, ముఖ్యసలహాదారులు గన్నవరం గంగాధర్, బెజ్జారపుప్రసాద్, బాజాజీ రమణయ్య, ఉపాధ్యక్షులు కడార్ల సాగర్,,సింహరాజు సత్యం, కడార్ల శ్రీనివాస్, ఉప్పుల బ్రహ్మచారి,,వట్టిమల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు వట్టి మల్ల సుధాకర్, కల్వకోట విక్రం, ఇల్లందులమురళి,అక్కినపల్లి స్వామి,వట్టిమల్లమురళి, కడార్ల నవీన్, సింహరాజు తిరుపతి, సురేందర్, ఇల్లందుల వెంకటేష్ పొలాస నాగరాజు, ఎగ్యారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొక్కారావు పల్లె కల నెరవేరింది

## మాజీ సర్పంచ్ ముస్కు కరుణాకర్ రెడ్డి హర్షం



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని చొక్కారావు పల్లె మాజీ సర్పంచ్ ముస్కు కరుణాకర్ రెడ్డి మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా మానేరు నదిపై హై లెవెల్ వంతెన నిర్మించాలన్న కల త్వరలోనే సహకారం కానుందని ఈ వంతెన నిర్మాణానికి రూ 77 కోట్లతో కేంద్రం మంజూరు చేయడం దీనికి సహకరించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు మాజీ సర్పంచ్ ముస్కు కరుణాకర్ రెడ్డి చొక్కారావు పల్లె గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి



**నేటిసాక్షి (పెగడపల్లి) :** ధర్మపురి ముద్దుబిడ్డ మాజీ మంత్రి కొప్పుల. ఈశ్వర్ అన్న ఆదేశాల మేరకు రాంబద్రునిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు లోక.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎల్లప్పుడూ బి.ఆర్.ఎస్ పార్టీ కి అండదండగా ఉంటున్న ఈ గ్రామం రాబోయే స్థానిక %వీూజ్మ్రూజ%,గ్రామాలలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మరియు రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత%శీ% చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ గ్రామం కోసం ఇచ్చిన నిధులను, చేసిన అభివృద్ధిని చూపిస్తూ, పార్టీ అధికారంలో ఉన్నపుడు గ్రామానికి నూతన గ్రామపంచాయతీ, ,సిసి రోడ్లు,డ్రైనేజీలు,గ్రామ అభివృద్ధికి కృషి చేసిన బి ఆర్ ఎస్ పార్టీ కి కృతజ్ఞతగా రానున్న ఎన్నికలలో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్ ను కలిసిన ధన్వాడ సింగల్ విండో చైర్మన్



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17:** ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిని బుధవారం ధన్వాడ మండల సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి కలిశారు. పిఏ సిఎస్ కు సంబంధించిన నిధుల అభివృద్ధి కోసం డిసిసిబి చైర్మన్ ను కలవడం జరిగిందని ఆయన తెలిపారు. చైర్మన్ వెంకట్రామారెడ్డి వెంట గండి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రద్ధాంజలి కాపీ నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మార్వో వాణీ రెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 17 :** ఇటీవల మరణించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కి అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన తీర్మాన కాపీ నీ వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఉప్పల్ ఎం ఆర్ ఓ వాణీ రెడ్డి అధికారులు"ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు బండారి రాజిరెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2025 ఆగస్టు 31వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించింది అని మాజీ సభ్యులు శ్రీ బండారి రాజిరెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది." అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి బండారి రాజిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది అని ఆ లేఖలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి



- **ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి.**
- **రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు.వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు.గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు.చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని ఇస్తున్నట్టు అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు..వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ - 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు , తెలంగాణ సారధి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మక్తల్ లో రక్తదాన శిబిరం.....**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 17:** మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలో పండ్లు మరియు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కన్మనూరు గ్రామ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పేట జిల్లాలోని మక్తల్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జయంతి వేడుకలను పురస్కరించుకొని రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 121 మంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని కార్యకర్తలు వివరించారు.

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**జిపి కార్యాలయం ముందు బైఠాయింపు**



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామపంచాయతీ ముందు బుధవారం మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. మంచినీటి ట్యాంకు వద్ద పైపులైన్ పగిలి 15 రోజులు గడుస్తున్న రిపేర్ చేయడంలేదని, దాంతో తమకు తాగునీటి సమస్య తలేత్తిందని మహిళలు జిపి కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. అధికారులు పట్టించుకోవడంలేదని, కార్యదర్శిని అడిగితే జిపిలో డబ్బులు లేవని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని మహిళలు అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్సీకాలనీకి చెందిన మహిళలతో పాటు పలువురు గ్రామస్తులు తాగునీటి సమస్యను తీర్చాలని, పైపులైన్ ను రిపేర్ చేయాలని ఆందోళన చేయడంతో ఎంపిడిఓ చిరంజీవి, మాజీ సర్పంచ్ మల్లయ్య తదితరులు పైపులైన్ మరమ్మత్తులు పూర్తి చేసి తాగునీటిని సరఫరా చేస్తామని హామి ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

# రాయికల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండల వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు, జిపి కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పి సిఇఓ, మండల ప్రత్యేకాధికారి గౌతంరెడ్డి జెండాను ఆవిష్కరించగా తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జున, పోలీస్స్టేషన్లో ఎస్ఐ సుధీర్రావులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బింగి చిరంజీవి, ఆర్ఐలు పద్మయ్య, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంధం చెట్టు అక్రమంగా నరికివేత



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** శ్రీ గంధం చెట్టును అక్రమంగా అందరికీ దొంగలించుకుని వెళ్లారని రైతు తెలిపాడు రైతు మునీంద్ర కథనం మేరకు మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారం గ్రామానికి సమీపంలోని నల్లరాల వంక వద్ద తన వ్యవసాయ భూమి ఉందని రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో మిషన్ తెచ్చి 200 కిలోలు ఉన్న శ్రీగంధం చెట్టును దొంగతనంగా కోసుకొని వెళ్లారని రైతు వాపోయాడు ఏళ్ల తరబడి చెట్టును పెంచితే దొంగల పాలు అయిందని అతను అంటున్నాడు

# అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

- **మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను పలు అంశాలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు పశు సంపదపై ఆధారపడి జీవించే రైతుల నుంచి మందులకు డబ్బులు వసూలు చేస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పశు వైద్యాధికారి పవన్ ను ప్రశ్నించారు నిత్యము రోగులతో రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రి నందు 108 సేవలు లేవని ఇటీవల దుర్గ సముద్రం వద్ద ఆటో ప్రమాదంలో దాదాపు 15 మంది కూలీలు గాయాల పాలయ్యారని అయితే 108 వాహనం లేకపోవడం వల్ల సొంత ఖర్చుతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారని జడ్పిటిసి దామోదర్ రాజు వైద్యాధికారిని మోనాను నిలదీశారు గతంలో తమ ప్రభుత్వ హయాంలో నూతనంగా వాహనం మంజూరు అయిందని అయితే ప్రస్తుతం వాహనం మ-రమ్మతు గురైన తర్వాత అత్యవసర సమయం కాబట్టి వెంటనే 108 వాహనం తెప్పించుకోవాల్సి ఉందన్నారు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా 108 వాహనాన్ని వెంటనే ఆసుపత్రికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా నాడు నేడు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు ఆగిపోయాయని ఇలా అయితే చదువులు ఎలా సాగేదని ప్రశ్నించారు దీనితోపాటు తాను మండల వ్యాప్తంగా గల చారాల పుదిపట్ల మేకల చిన్న పల్లి తదితర పాఠశాలల్లో తన సొంత నిధులు దాదాపు రూ 1.50 కోట్లు ఖర్చుపెట్టి భవనాలు ప్రహరీ గోడలు వంటివి నిర్మించాలని ఆయా పాఠశాలల్లో ఏవైనా కార్యక్రమాలు జరిగితే జడ్పిటిసిగా తనకు ప్రోటోకాల్ లేదని అయితే దాతగా అయిన గుర్తించి పాఠశాలల్లో ఏమి జరుగుతున్నాయో తెలపాలని ఎంఈఓ కేశవరెడ్డిని కోరారు వీటితో పాటు పలు అంశాలపై అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు అనంతరం ఆయా శాఖల పనితీరును అధికారులు సభలో వినిపించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ తహసిల్దార్ పార్వతి ఇన్చార్జి ఎంపిటిఓ అహ్మద్ మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# స్వస్థ్ నారీ-స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం



- **జగిత్యాలలో పక్షం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు**
- **జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సమాజాన్ని ఆరోగ్యవంతం చేయాలనే లక్ష్యంతో 'స్వస్థ్ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాలు జిల్లాలో పక్షం రోజుల పాటు నిర్వహించనున్నట్టు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి శాఖ, శిశుసంక్షేమ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 – అక్టోబర్ 2 వరకు శిబిరాలు

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణకు, కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి మున్సిపాలిటీ స్థాయి వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తామని వివరించారు.

**పోషణ మహోత్సవానికి శ్రీకారం**

ఈ సందర్భంగా కలెక్టర్ పోషణ మహోత్సవం కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరిగే ఈ మహోత్సవంలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, రక్తహీనత తగ్గించడం, ధైర్యం, మంచినీటి వినియోగం, పరిశుభ్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని సూచించారు.

**'వోకల్ ఫర్ లోకల్' పిలుపు**

'వోకల్ ఫర్ లోకల్' నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, పిల్లల్లో మెరుగైన ఆహారపు అలవాట్లు అలవరచేలా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**అన్ని శాఖల సమన్వయం అవసరం**

జగిత్యాల జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిపుణ వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ కార్యక్రమంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

**మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

మహిళలకు వచ్చే హైపర్టెన్షన్, డయాబెటీస్, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనీమియా, టిబి వంటి వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షల ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం**

'స్వస్థ్ నారీ – స్వశక్తి పరివార్ అభియాన్'ను బుధవారం దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని కలెక్టర్ గుర్తుచేశారు. మహిళలు ఈ ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

**మహిళలకు కలెక్టర్ సూచనలు**

ఆడపిల్లలు, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. 15 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డిడబ్ల్యూవో నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
18 సెప్టెంబర్2025


# సిఐటియు కార్యాలయంలో అమరులకు ఘన నివాళులు




**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రం లోని సిఐటియు కార్యాలయంలో ప్రజా సంఘాల అధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశ స్వాతంత్రం వచ్చిన నిజాం రాజు ఏలుబడిలో ఉన్న ప్రాంతం తెలంగాణ భారతదేశంలో విలీనం కాలేదు. ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, నైజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ కు మధ్య యధాతత ఒప్పందం జరిగింది. స్వతంత్ర రాజ్యాంగ ఉండడానికి నెహ్రూ ఒప్పుకున్నారు .కానీ 1946 సెప్టెంబరు 11 నుండి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ,భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ ,కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉధృతంగా సాగింది. నిజాం కాలంలో 1500 మంది కమ్యూనిస్టులు, నెహ్రూ సైన్యం చేతిలో 2500 మంది కమ్యూనిస్టులు భలే అయ్యారు. 10 లక్షల ఎకరాల భూములు పంచుకున్నారు. కూలి పెంచుకున్నారు . 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించుకున్నారు. భూస్వాములను తరిమికొట్టారు. నైజాం రాజు లాగే స్థితిలోకి వచ్చింది. కమ్యూనిస్టు ఏలుబడిలోకి వస్తుందని భయపడి నెహ్రూ 1948 సెప్టెంబరు 13న సర్దార్ వల్లభాయ్ పటేల్ హోమ్ మినిస్టర్ నాయకత్వంలో కేంద్ర సైనిక బలగాలను నైజాం రాజ్యంలోకి పంపారు .కేవలం నాలుగు రోజుల్లో ఎలాంటి రక్తం బొట్టు కారకుండా చర్చలు ద్వారా1948, సెప్టెంబరు 17 రోజు భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. ఈ విలీన దినోత్సవాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి సంపరివారశక్తులు విమోచన దినంగా హిందూ ప్రజలు, ముస్లిం రాజు పైన విజయం సాధించినట్టుగా విస్తృతంగా ప్రచారం చేయటం సభలు సమావేశాలు చెప్పడం జరుగుతుంది. ఇది వాస్తవంగా నిజాం రాజుకు వ్యతిరేకంగా హిందూ భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు పట్వారిలు, పటేల్ ల దోపిడీకి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నీ బాంచన్ దొర నీ కాల్ మొక్కుతా అనే మట్టి మనుషులు తుపాకులు బట్టి పోరాడడం వల్ల హిందువులు, ముస్లింలు సబ్బండ కులాలు అన్ని మతాలు కలిసి ఐక్యంగా ఉద్యమించడం వల్లనే విలీనం జరిగింది. హిందూ, ముస్లిం ఘర్షణ కాదు. బిజెపి, ఆర్ఎస్ఎస్ సంపరివార్ దేశ స్వాతంత్ర పోరాటంలో లేరు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వారు లేరు . హిందూ ప్రజల ఓట్ల కోసం ఓట్ల దొంగలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు నమ్మకండి. అని హిందూ ముస్లింల ఘర్షణ పేరుతో ఓట్ల రాజకీయం చేయడానికి బిజెపి ముందుకు వస్తున్నది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. తెలంగాణ మొదటి నుండి లౌకిక భావాలు కలిగిన, అభ్యుదయ భావాలు కలిగిన, కమ్యూనిస్టులకు అండ ఇచ్చిన తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులను ఆదరించాలి. మతోన్మాద బిజెపిని ,విచ్చిన్నకర బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిస్తున్నాం. మాట్లాడారు ప్రసంగిస్తూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులని హిందూ, ముస్లిం ఘర్షణగా బిజెపి ,ఆర్ఎస్ఎస్ చెప్పడం శుద్ధ అబద్ధమని చరిత్రను వక్రీకరించడం సరైనది కాదని అన్నారు. దున్నేవానికి భూమి నేటికీ పంచలేదని తెలంగాణ సాయుధ పోరాట నినాదం దున్నేవానికి భూమి పంచడం 10 లక్షల ఎకరాల భూములు పంచగా నాటి సైన్యం అండతో భూస్వాములు గుంజుకున్నారు. నేడు సాధించుకున్న భూసంస్కరణ చట్టం, కౌలుదారి రక్షణ చట్టం ద్వారా కూడా భూములు పేదలకు దక్కడం లేదు. ఇచ్చిన పట్టాల భూములను భూస్వాములు, అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు గుంజుకుంటున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ కెవిపిఎస్ డివిజన్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోగి భద్రతకు మూలస్తంభం ఫార్మాకోవిజిలెన్స్

- **ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 17: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవం %-% 2025 బుధవారం చిత్తూరులో ఘనంగా ప్రారంభమైంది. ఫార్మకాలజీ విభాగం, అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్ ఆధ్వర్యంలో, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త సమన్వయంతో ఈ కార్యక్రమం చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని లెక్చర్ గ్యాలరీలో జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ %-% "ఫార్మాకోవిజిలెన్స్ అనేది రోగి భద్రతకు వెన్నెముక వంటిది. డాక్టర్లు, విద్యార్థులు, నర్సులు, ఫార్మసిస్టులు ప్రతి ప్రతికూల ఔషధ ప్రతిక్రియ (ఎ డి ఆర్)ను గుర్తించి వెంటనే నివేదించడం అత్యంత అవసరం. డ్రగ్స్ వాడకంలో సరైన డోసేజ్, సమయపాలన తప్పనిసరి. రోగి భద్రతను కేంద్ర బిందువుగా ఉంచినప్పుడే సమగ్ర వైద్యసేవలు అందించగలం" అని అన్నారు.ఫార్మకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. సచ్చిదానంద అడిగా మాట్లాడుతూ, ఈ వారోత్సవాల లక్ష్యం ప్రతికూల ఔషధ ప్రభావాలపై వైద్య సమాజంలో అవగాహన పెంచడం, నివేదికల సేకరణను ప్రోత్సహించడం అని వివరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. బి.జి. రంగనాథ్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, బయోమెడికల్ సైన్సెస్ హెడ్ డా. సత్యనారాయణ, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెడ్ డా. పి. సుచరిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. బి.జి. రంగనాథ్ ఆన్లైన్ ఎడిఆర్ మానిటరింగ్ పోర్టల్ను ఆవిష్కరించారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మహమ్మద్ అబ్రార్ ఆధ్వర్యంలో "ఎడిఆర్ పర్యవేక్షణ, నివేదికల ప్రాముఖ్యతపై అవగాహన సెషన్ నిర్వహించారు.ఈ వారం పొడవున అవగాహన సదస్సులు, చర్చావేదికలు, విద్యార్థుల వర్క్షాప్‌లు నిర్వహించి, రోగి భద్రతపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, ప్రధాని నరేంద్ర మోది జన్మదినోత్సవ సందర్భంగా 50 మందితో రక్తదాన శిబిరం మరియు , విశ్వకర్మ జయంతి వేడుకలను బిజెపి గన్నేరువరం మండలం శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఈ సందర్భంగా మండలలోని పోలింగ్ బూత్ కేంద్రాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. మండల కేంద్రంలో నికేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నికేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రను మరో మలుపు తిప్పిన రోజని , శతాబ్దాల బానిస సంఖ్యలను తుంచేసిన ఉద్విగ్న సందర్భమన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడాదైనా ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురు చూసింది కేవలం తెలంగాణ సమాజమేనన్నారు .నిజాం నిరంకుశత్వానికి, రజాకర్ల రౌడీల దాష్టికానికి , బానిస బ్రతుకుల సంకెళ్ళకి విముక్తి జరిగి తెలంగాణ సమాజం నిజమైన స్వాతంత్రం పొందిన రోజు సెప్టెంబర్ 17 అని చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని సొంత జాగీర్గా భావించి ఈ సంస్థానాన్ని పాకిస్తాన్లో కలపాలని చూసిన నిజాం రాజు కలలు కల్లలయిన రోజు సెప్టెంబర్ 17 అని ఆయన గుర్తు చేశారు. రజాకర్ వారసుల పార్టీ ఎంఐఎం అడుగులకు మడుగులొత్తే నేటి కాంగ్రెస్ , నాటి టిఆర్ఎస్ సర్కార్లు విమోచన దినోత్సవ వేడుకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. సమైక్యత దినోత్సవం పేరుతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం , ప్రజాపాలన దినోత్సవం పేరుతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ స్ఫూర్తిని మంటలో కలపడమే మార్గంగా పెట్టుకుందని ఘాటుగా విమర్శించారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారిక తెలంగాణ విమోచన వేడుకలు హైదరాబాద్లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వీట్లు కేకులు పంపిణీ చేశారు. అలాగే విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, రామచంద్రం, ఎలేటి చంద్రారెడ్డి, బండి తిరుపతి,పుల్లెల రాము,అటికం రామచంద్రం,పుల్లెల జగన్ మోహన్,మచ్చ బాలరాజు, రామిడి కృష్ణమూర్తి,బద్ధం అనంతరెడ్డి,బలరాం రెడ్డి, కాంతాల, రాజిరెడ్డి, అరికాంతం నరసింహారెడ్డి,మునిగంటి లింగయ్య కాంతల శ్రీనివాస్ రెడ్డి, నరసింహస్వామి,శేఖర్ రెడ్డి, వినయ్, లక్ష్మీపతి, చంద్రశేఖర్,సురేందర్, అంజయ్య మద్దూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి వర్షపు నీరు రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కళాశాలలోకి మీరు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ఉన్న రాజ కాలువ పూడ్చివేయడం చుట్టూ ఉన్న వ్యక్తులు మట్టిని తోలుకోవడం వల్ల నీరు కళాశాలలోకి ప్రవేశించినట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు ఈ విషయమై గత మూడు నెలలుగా అధికారులకు తెలిపినప్పటికీ నామమాత్రంగా జెసిబి తో పనులు చేయించారని శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరుతున్నారు కళాశాలలోకి నీరు వచ్చేయడం వల్ల విష సర్పాలు ప్రవేశించి విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తోందని ఆయన అన్నారు కళాశాల చుట్టూ ఉన్న కాలువలు రాజ కాలవలను గుర్తించి దురాక్రమణలు తొలగిస్తేనే వర్షపు నీరు కళాశాలలోకి రావని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే గోడను నిర్మించడం వల్ల అధికంగా నీరు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు కళాశాల నుంచి తాసిల్దార్ వరకు నినాదాలు చేసుకుంటూ వచ్చి అధికారులకు వినతి పత్రాన్ని అందించారు అనంతరం ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు కళాశాలను సందర్శించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**వికారాబాద్ జిల్లా కేంద్రంలో పాత శిశు మందిర్ ప్రాంగణంలో**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో విశ్వకర్మ జయంతి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పెంటర్ అసోసియేషన్ వారు, భక్తులు కలిసి విశ్వకర్మ భగవాన్‌ను భక్తిపూర్వకంగా ఆరాధించారు. సృష్టికర్త, దేవ శిల్పి, శిల్పకళకు ఆద్యుడు అయిన విశ్వకర్మ మహర్షి సమస్త జగత్తుకు నిర్మాణ శక్తిని ప్రసాదించినవారు. స్వర్గంలోని ఇంద్రప్రస్థం, ద్వారకా నగరం, పాండవుల కోసం మాయసభ, దేవతలకు ఆయుధాలు, రథాలు వంటి అనేక అద్భుతాలను ఆయనే సృష్టించారు. అందువల్ల విశ్వకర్మను "దివ్య ఇంజినీర్", విశ్వ శిల్పి"గా వర్ణిస్తారు. ఈ రోజు సందర్భంగా శిల్పులు, వడ్రంగులు, మేస్త్రీలు, ఇంజినీర్లు, కార్మికులు తమ పనిముట్లను పూజించి, భవిష్యత్తు సృష్టికి శక్తిని ప్రసాదించాలని విశ్వకర్మ భగవాన్‌ను ప్రార్థించారు.ఈ యొక్క పూజా కార్యక్రమంలో వడ్ల శ్రీనివాసచారి,మోనయ్య చారి కృష్ణ చారి, శ్రీనివాస్,కిరణ్,పటేల్ సంతోష్,సురేష్ గౌడ్ దత్తు,కాలనీవాసులు అందరు పాల్గొన్నారు.

# మానస దేవి అమ్మవారిని దర్శించుకున్న..

**రాచకొండ తిరుపతి గౌడ్ తక్కల పల్లి రవీందర్ రావు**



**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని కాసింపేట లో వెలసిన స్వయంభు శ్రీ మానస దేవి ఆలయాన్ని శ్రీ విష్ణు గ్రానైట్ అధినేతలు రాచకొండ తిరుపతి గౌడ్, తక్కల పల్లి రవీందర్ రావు,బుధవారం రోజున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో మహా ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందాల నవీన్ గౌడ్ పాల్గొన్నారు

# పైడిమడుగులో రక్తదానం

**ప్రధాని జన్మదినం సందర్భంగా**



**నేటి సాక్షి, కోరుట్ల రూరల్/(గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా బిజెపి కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో గుమ్లాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు తునికి ప్రశాంత్ పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నేతలను బిజెపి మండల అధ్యక్షులు పంచారి విజయ్ అభినందించారు.

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నేటిసాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు గన్నేరువరం మండల ప్రజల పక్షాన పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ చొక్కా రావు పల్లి నుండి ఖాజీపూర్ వరకు మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం 77 కోట్ల రూపాయల నిధులు విడుదలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి బండి సంజయ్ కుమార్ పైన ఒత్తిడి తెచ్చి నిధులు విడుదలకు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి, మాతంగి అనిల్, ముస్కు కర్ణాకర్ రెడ్డి, బుర్ర మల్లేశం గౌడ్, పాకాల పరశు రాం, నల్ల చంద్రారెడ్డి, కయ్యం సంపత్, వెదిరే విజేందర్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, న్యాత జీవన్, కూన శ్రీధర్, రాపోలు నవీన్, న్యాత నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రీజనల్ రింగ్ రోడ్ బాధితులకు కేటీఆర్ భరోసా




**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణలో – (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణలో ప్రభుత్వం అలైన్‌మెంట్ మార్పు వల్ల ఇబ్బందులు పడుతున్న వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్ మండలంలోని పులుసుమామిడి, పాతూర్,మోమిన్ పేట్ మండలంలోని టేకులపల్లి, దేవరంపల్లి గ్రామాలకు చెందిన రైతులు బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ని... వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో కలవడం జరిగింది. ఈ సమావేశంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, టీ ఎస్ ఈ వ్ ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, కార్తీక్ రెడ్డి వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. (రీజనల్ రింగ్ రోడ్) పేరుతో తమ భూములు లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని కేటీఆర్ కి తమ బాధను వివరించిన రైతులు. తమ భూములను తమకు తెలియకుండానే సర్వేలు నిర్వహించి, తక్కువ ధరలకు లాక్కునేందుకు ఈ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని, వారి నుండి ఎలాగైనా తమ భూములను కాపాడాలని కేటీఆర్ ని కోరారు.బాధితుల బాధలు విన్న కేటీఆర్ గారు వారికి ఈ విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడిన ఆయన... పేద రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, ఎక్కడ కూడా పొరపాట్లకు తావు లేకుండా చట్టప్రకారం భూసేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ వ్యక్తుల భూములను ఇబ్బంది పెట్టేలా భూసేకరణ చేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రైతులను కాదని నిర్బంధాల మధ్య సర్వే చేసి, భూసేకరణ చేయడం తగదన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో భూ సేకరణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పార్టీకి మోసం అనేది వెన్నతో పెట్టిన విద్య అని గతంలో కూడా OR (ఔటర్ రింగ్ రోడ్) అంశంలో ఇదే విధంగా సొంత అజెండాలతో ముందుకు వెళ్లిందన్నారు.ఇప్పుడు (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్‌మెంట్ కాకుండా సొంత డబ్బులతో కడుతున్నామని చెప్పి తమవారి భూములను కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తోందని అన్నారు. అందుకోసం వేలాదిమంది రైతుల జీవితాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. ఆర్ ఆర్ ఆర్ విషయంలో చట్టప్రకారం వ్యవహరించాలని, ప్రభుత్వం ఇష్టానుసారంగా భూములు లాక్కుంటామంటే మాత్రం బాధితుల పక్షాన బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# మిర్యాలగూడ ప్రభుత్వ గ్రంధాలయంలో పుస్తకాల కొరత

### పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న ఎంతో మంది నిరుద్యోగులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఎంతో గొప్ప ప్రాధాన్యత ఉన్న పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో ఎందరో నిరుద్యోగులు పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, ప్రస్తుతం ఆ మిర్యాలగూడ ప్రభుత్వ గ్రంధాలయంలో నిరుద్యోగులు ఉద్యోగం సాధించేందుకు చదువుకుంటున్న, ప్రభుత్వం వారికి అందించాల్సిన సరిపడ పోటీపరీక్షల పుస్తకాలు మాత్రం అందడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించుస్తుందో లేదో గాని కనీసం దాతలు ఐనా పోటీపరీక్షల పుస్తకాలను గ్రంధాలయానికి అందించాలని బుధవారం నిరుద్యోగులు గ్రంధాలయంలో ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, దాతలు స్పందించి, గ్రంధాలయానికి పుస్తకాలు అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాలు ముగింపు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు తేది -13-09-2025 శనివారం నుండి తేది -17-09-2025 బుధవారం వరకు ఐదు రోజులు శ్రీ విశ్వకర్మ పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు జరిగినాయి. చివరి రోజు సంజ్ఞ సహిత ఆదిత్య స్వరూప విశ్వజ్ఞ బ్రహ్మ పూజ మంటప పూజలు పరిపూర్ణం పూర్ణాహుతి విశ్వకర్మ పతాక ఆవిష్కరణ మూర్తి విగ్రహ ఉద్వాసన జరిగాయి. అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4:00 నుండి స్వామి వారి శోభాయాత్ర జరిగాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు టీవీ సత్యం జిల్లా కార్యవర్గ కమిటీ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్ గొల్లపల్లి పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అద్యక్షులు పోలుకల రాజ గణేష్ కార్యదర్శి దేవరకొండ కరుణాకర్ కమిటీ సభ్యులు మరియు విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు తీప్పర్తి రాజ్ కుమార్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు గొల్లపల్లి మండల వివిధ గ్రామాలనుండి విశ్వబ్రాహ్మణులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చారు స్థానిక రాజకీయ నాయకులు ప్రజలు కులమత వర్గ వర్ణ బేధం లేకుండా పాల్గొన్నారు విశ్వబ్రాహ్మణ మహిళలు పిల్లలు కోలాటాల తో స్వామి వారి ముందు నృత్యం చేశారు. ఇట్టి పూజాధిక కార్య క్రమాలు విశ్వబ్రాహ్మణ పురోహితులు బ్రహ్మ శ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు రెవెల్లి తిరుపతాచార్యులు కట్ట సత్యనారాయణ ఆచార్యులు కొత్తపెల్లి తిరుపతాచార్యులు నిర్వహించారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణి




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను 6 మంది లబ్ధిదారులకు 2,40,500 రెండు లక్షల నలభై వేల ఐదు వందల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండి బుజ్జన్న మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ పాక్స్ డైరెక్టర్ జంగం నాగయ్య నక్క కొమురయ్య మాజీ సర్పంచ్ దాసరి నారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు యండి మజ్జు యూత్ ప్రెసిడెంట్ అల్లాడి వేణు ఫక్రుద్దీన్ నడిపి గంగయ్య చొప్పదండి చంద్రయ్య భూస రాజేందర్ కడ మొగిలి ఎదుల గంగన్న పోగుల మల్లయ్య తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది.

# హైకోర్టు న్యాయవాదికి ఘన సన్మానం



- **హైకోర్టు న్యాయవాది మహమ్మద్ నవీద్ ఉద్దీన్ కి ఘన సన్మానం**

**నేటి సాక్షి కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోనీ మోమిన్ పుర 4వ వార్డు లోగల "ఫిదా బాయ్స్ గ్రూప్" తరపున అబ్దుల్ రహీం నాయకత్వంలో గ్రూప్ సభ్యులు పట్టణానికి చెందిన మొహమ్మద్ నవీద్ ఉద్దీన్ తండ్రి ఆరిఫ్ పాష (మాజీ అధ్యక్షులు రేషన్ డీలర్స్ అసోసియేషన్ కోరుట్ల) ను తన BA.LLB విద్యను పూర్తి చేసుకుని, తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా తన సేవలు ప్రారంభించినందుకు గాను, బుధవారం పూల దండల తో మరియు శాలువాతో సన్మానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతు సమాజంలో న్యాయవాది వృత్తికి చాలా గౌరవం ఉందని, న్యాయాలయం (కోర్ట్) లో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం మరియు అన్యాయానికి ఓడించే శక్తి కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని, సమాజంలో ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు వారు కోర్టును ఆశ్రయిస్తారు అక్కడ వారికి న్యాయం జరిగేలా తమ వాదనలను మరియు జరిగిన అన్యాయాన్ని న్యాయమూర్తికి వివరించి బాధితులకు న్యాయం జరిగేలా చూసేవారే న్యాయవాదులు మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే అడ్వకేట్ మొహమ్మద్ నవీద్ ఉద్దీన్ చాలా కష్టపడి ఉన్నత విద్యను చదివి నేటి రోజున న్యాయవాదిని అవుతూ రాష్ట్ర ఉన్నత న్యాయాలయం హై కోర్ట్ లో సేవలు అందిస్తూ, కోరుట్ల పట్టణానికి మంచి పేరు తెచ్చినందు కు వారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిదా బాయ్స్ గ్రూప్ సభ్యులు , మహమ్మద్ అంజద్, మహమ్మద్ జునైద్, ముహమ్మద్ జీషాన్, మహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ ముజీబ్, మహమ్మద్ ఆఫీసర్, ఇమ్రాన్, బాసిత్, ఆర్షద్, షోయబ్, ఇర్ఫాన్, అజర్, సాజిద్, అజీమ్, అబ్దుల్ ఘణి, షేక్ జమీర్, మహమ్మద్ కలీం, అబ్దుల్ కరీం, మహమ్మద్ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యం..పేదల సంక్షేమానికి పెద్దపీట



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నేటి సాక్షి పాలేరు ,17 సెప్టెంబర్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు.

# 190 జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- **టిఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్**

**నేటిసాక్షి/మంగపేట :** తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు 317 జోవో బాధితులకు ఊరట లభించింది 317 జీవో కారణంగా స్థానికత కోల్పోయి వేరే జిల్లా జోన్లకు వెళ్లిన ఉపాధ్యాయులు ఉద్యోగులకు తాత్కాలిక బదిలీలు డిప్యూటేషన్లకు సర్కార్ ఆనుమతించింది ఈ మే-రకు జీవో నెంబర్ 190 ని మంగళవారం జారీ చేసినందుకు టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు బుధవారం మండల కేంద్రంలో గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికత కోల్పోయి నూతన జిల్లాలకు బదిలీ అయి ఇబ్బంది పడుతున్న వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని గతంలో ఏర్పాటు చేసి బాధితుల నుంచి అభ్యంతరాలు స్వీకరించింది ఈ క్రమంలో వారికీ తాత్కాలిక బదిలీలు డిప్యూటేషన్ లకు అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలకు అనుమతించింది అయితే వీరికి ఖాళీలు ఉన్నా జిల్లాలలో మొదట రెండేళ్లు గరిష్టంగా మూడేళ్లుకు మాత్రమే బదిలీలు డిప్యూటేషన్లకు అనుమతి ఇవ్వనున్నారు ఆ తర్వాత తిరిగి (పేరెంట్)మాతృ క్యాడర్ కు రావాల్సి ఉంటుంది కేవలం అదే విభాగంలో స్థానిక క్యాడర్ లో ఉన్నా ఖాళీలకు మాత్రమే వర్తిస్తుంది డిసిప్లినరీ కేసులు ఉన్నవారికి అవకాశం లభించదు డిప్యుటేషన్ ఉద్యోగులకు టిఏడిఏ హక్కు ఉండదు ఒకసారి డిప్యూటేషన్ పొందిన ఉద్యోగి మళ్ళీ అర్హత పొందరు జీవో నెంబర్ 317(6.12.2021)తర్వాత పదోన్నతి పొందిన వారు దీనికి అర్హులు కాదని మార్గదర్శకాలు పేర్కొన్నది బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 20 వేల మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండం పురుషోత్తం మండల బాద్యులు అల్లం శ్రీనివాస్ తల్లాడి జ్ఞానేశ్వరరావు నాగేశ్వరరావు మాలోత్ రాజు సనప శ్రీధర్ గడ్డం ప్రేమ్ కుమార్ మల్లెం నరేష్ అజ్మీరా రాజేందర్ హరిలాల్ రమేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే స్వస్థ్ నారీ సశక్త్

- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి రక్ష
- మార్టూరులో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో ఎమ్మెల్యే ఏలూరి
- ప్రధాని మోదీ జన్మదినోత్సవ సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుక సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వారు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉ ఒంటుందని, తద్వారా రాష్ట్రం,దేశం బాగుంటుందన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా మహిళా ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. నేటి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడం, రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు చేస్తారని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. అన్ని విభాగాలు డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రూ. 2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తుందన్నారు. పేదలకు రూ. 25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరించేలా ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు నాయకులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# అసభ్యం గా ప్రవర్తిస్తే సమాచారం ఇవ్వండి



- విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్న పట్టణ సీఐ రాంబాబు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల స్కూల్ కి వెళ్లే సమయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా నాకు చెప్పండి. నేను వాళ్ళ పని పడతానని పట్టణ సీఐ రాంబాబు వసతి గృహ బాలికలకు తెలిపారు. బాపట్ల పట్టణంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం వసతి గృహ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల సమయంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువుకుని ఉద్యోగం వచ్చే వరకు చదివి ప్రయోజకులు కావాలన్నారు. అపరిచిత వ్యక్తులకు మీ సమాచారం అసలు ఇవ్వొద్దు. మీకు తెలియని వ్యక్తులతో మీరు పట్టించుకోవద్దు. స్కూల్ కి వెళ్లే సమయంలో రోడ్లు దాటే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని చెప్పారు. స్కూల్ సమయంలోనే కష్టపడి చదివితే మంచి జీవితం ఉ ఒంటుందని చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్, కానిస్టేబుల్స్ కాటంరాజు తదితరులు ఉ న్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**40 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

- సీయం సహాయ నిధి 32,53,838/- రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరమని బాపట్ల శాసనసభ్యులు వేగిశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 40 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన CMRF చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అడిగి తెలుసుకొని చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# క్లస్టర్ వారీగా 139మంది జీపీవో లు విధుల్లోకి హాజరు

- పూర్తి పార దర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా కేటాయింపు.
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.




**నేటి సాక్షి వికారాబాద్:** గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా.. కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశంలో గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా లో భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టిందని, వారికీ రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికీ ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో... జిల్లా కు సంబందించిన 139 మందికి క్లస్టర్ వారీగా మండలాలకు కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కౌన్సిలింగ్ ద్వారా నియమించిన వారందరికి ఉత్తర్వులు జారీ చేస్తామని, రేపటి నుండి విధుల్లోకి చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఎ ఓ ఫర్హీన్ కాతున్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**ప్రప్రథమంగా జెండా ఆవిష్కరించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్**



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి. ఆర్. నాయక్) సెప్టెంబర్17:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను నర్సింహులపేట మండల వ్యాప్తంగా బుదవారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. మండలంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి ప్రప్రథమంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సురేష్, వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం మండలం లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగురవేశారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నరేందర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ,పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేందర్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాపాలన స్ఫూర్తిని అందరికీ చాటి వేడుకలు నిర్వహించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నేటిసాక్షి/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన కోడం సోమమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి దశదిన కర్మలకు రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ హిదయతుల్లా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాత మల్లయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాజీ జెడ్పిటిసి సిద్ధంశెట్టి వైకుంఠం తోట తిరుపతి గగ్గూరి మహేష్ పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం ఆమరణ నిరాహారదీక్ష ..



**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 17:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు సెప్టెంబర్ 26వ తారీఖున చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమాయ్యారనీ పాలేరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శీలం రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ కొరకు ఎంతవరకైనా కొట్లాడతానని ఆఖరికి ప్రాణత్యాగానికైనా వెనుకాడబోనని తెలిపారు.. ఈ ఆమరణ నిరాహారా దీక్షను విజయవంతం చేయాలని పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు శీలం రామకృష్ణ బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు.

# హామీల అమల్లో కూటమిప్రభుత్వ మరో ఘనత

- **టీడీపీ అంటే డీఎస్సీ - డీఎస్సీ అంటే టీడీపీ**
- **డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించింది. టీడీపీ అంటే డీఎస్సీ – డీఎస్సీ అంటే టీడీపీఅని మరోసారి నిరూపితమైంది. నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చి హామీ పరిపూర్ణం చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వందే.గత ప్రభుత్వం దగా డీఎస్సీతో నిరుద్యోగుల్ని వంచిస్తే.. లోకేశ్ మెగా డీఎస్సీతో వారి కలలు నిజం చేశాడు. 100కు పైగాన్యాయ వివాదాలను అధిగమించి కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం అసామాన్యం.. అనితరసాధ్యం. యువత కలలు నిజం చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే.ఏటా మెగాడీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన గత ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఒక్కటి కూడా నిర్వహించలేదు. 1994 నుంచి నేటివరకు టీడీపీ హాయాంలోనే రాష్ట్రంలో 2లక్షల (1,96,219) టీచర్ పోస్టులు భర్తీకావడం చారిత్రాత్మక మైలురాయి అనే చెప్పాలి. నాడు–నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన గత ప్రభుత్వ అనాలోచిత విధానాల స్థానంలో లోకేశ్ ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగాన్ని జాతీయస్థాయిలో పురోగమిం పచేస్తున్నాయి. విద్యారంగాన్ని వృద్ధిచేయ డమంటే పాఠశాలలకు రంగులు వేయడం కాదని, భావిభారత పౌరులైన చిన్నారుల ప్రతిభాపాటవాలను పెంపొందించడమనే సత్యాన్ని లోకేశ్ అక్షరాలా నిజం చేశారు.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యాబోధనలో నూతన పాఠ్యాంశాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తూ చిన్నారుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించే క్రమంలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుబడుల విద్యావిధానం స్థానంలో లోకేశ్ 9 బడుల విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యవిలువ తెలిసిన వ్యక్తి కనుకే, రాష్ట్ర విద్యారంగం లోకేశ్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచే దిశగా ముందుకు సాగుతోంది .మెగా డీఎస్సీ విజేతలకు అభినందనలు తెలుపుతూనే ,ఎంపిక కాని అభ్యర్థులు దిగులుపడొద్దని తాను మాటిచ్చినట్టుగా ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహి స్తామని... ఈసారి అవకాశాన్ని అందుకోడానికి మరింత పట్టుదలతో సిద్ధం కావాలని మంత్రి లోకేష్ యువతకు పిలుపునిచ్చారు అని డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు.



# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- **తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సంధార్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు.**
- **జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,.**



**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉదయం 8:45 గంటలకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్.పి.) శ్రీ కె.నారాయణ రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ రోజున రాష్ట్రం ప్రజాస్వామ్య, సమానత్వ, న్యాయ విలువలతో కూడిన పాలనలోకి అడుగు పెట్టిందని గుర్తు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలనే ఉత్సాహంతో విధులలో చేరామో, అదే ఉత్సాహాన్ని చివరి వరకు కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు. తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి మన వంతు కృషిని నిస్వార్థంగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డి.ఎస్.పి ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఆర్. డి.ఎస్.పి వీరేష్, ఇన్స్పెక్టర్ అధికారులు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భద్రత లేని ప్రభుత్వ బడిలో పాఠాలు



- **పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో భద్రత లేని ప్రభుత్వ బడిలో పాఠాలు**
- **నేషనల్ హైవే 340సి లో ఎంపీపీ స్కూల్ ను కూల్చారు-**
- **కానీ కొత్త బడి నిర్మాణం ఇంతవరకు చేయని అధికారులు,**



**నేటి సాక్షి పాములపాడు(సెప్టెంబర్-17):** నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తీరని కష్టం వాటిల్లింది. 22 నెలలుగా విద్యార్థులు సమస్యలతో పోరాడుతున్నారు. నేషనల్ హైవే 340 సి రహదారికి ఇర–ువైపులా విస్తీర్ణంలో పాఠశాలను కూల్చి చేశారు. వర్షం కురిసే గది లోపల చుట్టూ ఉన్న గోడలకు ఇమ్ము పట్టుకొని చినుకు చినుకు విద్యార్థుల బ్యాగులపై పడుతున్నాయి. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల వల్ల 53 మంది విద్యార్థులకు ఇరుకు గదిలో విద్యా బోధన శాపంగా మారింది. భోజనానికి ఆరుబయటే, పారదాల వెనుక చీకటిలో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. గత రెండు నెలలుగా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షానికి కిటికీలోనుంచి వర్షం ఒలిపి కొడుతూ విద్యార్థులపై పడుతున్నది. 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఒకే గదిలో విద్య బోధనలు నేర్చుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ అధికారి కూడా వచ్చి పాఠశాలను తనిఖీ చేయనట్టుగా కనిపిస్తున్నది. కొన్నిచోట్ల పాఠశాలలు కూలి కొంతమంది విద్యార్థులు మరణించిన సంగతి కూడా తెలిసింది. ఇలాంటివన్నీ సంఘటనలు చూస్తూనే విద్యాధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. 22 నెలలు గడిచిన అధికారుల్లో పాఠశాలపై దృష్టి పెట్టడం లేదు, గ్రీవెన్స్ లో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య విద్యాధికారులను హెచ్చరించిన సంఘటనలు కూడా ఉన్నాయని, త్వరగా పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలని హెచ్చరించిన విద్యాధికారులు పాఠశాలపై చొరవ చూపడం లేదు. ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు ఉన్నారు. కాని పరిస్థితి మార్చడానికి చర్యలు చేపట్టారు. విద్యార్థులు కష్టాలు పడుతున్న, స్థితిగతులు తెలుసుకొని ఇప్పటికైనా సంబందిత విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల పరిస్థితి చూస్తే, ఎప్పుడు ఎం జరుగుతుందో తెలియని పరిస్తితి ఉన్నది. విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విద్యను అభ్యసించడం జరుగుతున్నది. కావున గ్రామ పెద్దలు, అధికారులు త్వరగా ఈ పాఠశాలకు స్థలాన్ని కొని, పాఠశాలను నిర్మించాలని విద్యార్థులు కోరుచున్నారు. అదేవిధంగా అధికారులు,ఎంఎల్ఏ, ఎంపి లు స్పందించి తగు చర్యలు చేపట్టి విద్యారుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆశయం



**ఎమ్మెల్యే గిత్త జయసూర్య .**

**నేటి సాక్షి:నందికొట్కూరు జూపాడుబంగ్లా 17 :** నందికొట్కూరు నియోజకవర్గంలో జూపాడుబంగ్లా మండలం వివిధ గ్రామాల జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు పేర్కొన్నారు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను 7మందికి (1)తరిగోపుల గ్రామం, పసుల రత్నమ్మ గారికి 41,047/- రూపాయలు (2)తర్తుర్ గ్రామం నరహరి అరుణకుమారి గారికి 42,595/- రూపాయలు (3)మాండ్లెం గ్రామం తెలుగు నాగేంద్ర గారికి 20,000/- రూపాయలు (4)పోతులపాడు గ్రామం పెరకల సుంకమ్మ 37,142/- రూపాయలు (5)తాటిపాడు గ్రామం రుమన్ సిద్ధిక్ గారికి 53,016/- రూపాయలు మరియు (6) హుస్సేనయ్య గౌడ్ గారికి 19,883/- రూపాయలు (7)జూపాడు బంగ్లా గ్రామం, ఇప్పి రమణ గారికి 1,75,087/- రూపాయలు. స్థానిక నాయకులతో కలసి ఇంటి దగ్గరికి వెళ్లి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య , అందజేశారు.!! ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# నగదు రహితాపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు





**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 17 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలలోని మహిళా సంఘాలకు బుధవారం నాడు నగదు రహిత లావాదేవీలపై ఒక్కరోజు శిక్షణ, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మహిళ మండల సమైక్య కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులకు లావాదేవీలపై ప్రాజెక్టు అధికారి వెంకట్ అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ అధికారి మొగులప్ప, డిపిఎం గోవిందు, ఏపీఎం నర్సింలు సిసిఓలు చెన్నప్ప హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రజకుల కుల సంఘులు ఏర్పాటు



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాం రజాకార్లను ఎదిరించి పోరాడి తరిమి కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ (చిట్యాల)ను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోని రజకుల మండల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రజక సంఘం మండల అధ్యక్షులు గా నూతలకంటి రాజు ప్రధాన కార్యదర్శి లుగా లొంక రాజు రాచకొండ గణేష్ గౌరవ సలహాదారులుగా గట్టికొప్పుల ఉపేందర్ నూతనకంటి ముకుందాం చలమయ్య సమ్మయ్య వెంకటేశ్వర్లు సారయ్య రమేష్ చల్లగురుగుల తిరుపతి రజక సంఘం మహిళా మండల అధ్యక్షురాలుగా పున్నేం నాగలక్ష్మి ప్రధాన కార్యదర్శి గా కొండపర్తి రమ బుధవారం రజకుల మండల కులసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కులసభ్యులు చింతలపల్లి సాంబయ్య కుదురుపాక జనార్ధన్ ముకుందాం రాచకొండ సోమయ్య ముజంపల్లి సంపత్ భాస్కర్ బొడ్డు నర్సయ్య వేల్పుల రమేష్ గౌరయ్య కోప్పేర్ల సత్యం రాధికా పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బుధవారం స్థానిక బస్టాండ్ లో భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్డు అందించారు దేశంలో సుస్థిరపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కడియాల మనోహర్ రాష్ట్ర ఐటీ సెల్ సభ్యుడు గందోడి ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ నాయకులు శేఖర్ బాబు బీసీ నాయకుడు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
18 సెప్టెంబర్2025



# విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్



- విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో 8వ తరగతి చదువుతున్న సాయికుమార్, జగన్, శ్రీరామ్, నాగార్జున, పూర్ణచంద్ ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకమైన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు అర్హతలు సాధించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ధర్మానాయక్, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తావుర్యతో కలిసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు రామ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అవడం సంతోషకరమన్నారు. ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ప్రభుత్వం నుంచి సం.స రూ. 12వేల చొప్పున అందనున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, కావున ఉపాధ్యాయులు విద్యార్థుల లక్ష్యం నిర్ధారించి ఆ దిశగా విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్ ముంతాజ్ బేగం,సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- మత్తుపదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన జిల్లా పోలీసులు
- గంజాయి, ఇతర మత్తుపదార్థాలను రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మత్తుపదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలు, వాటి బానిసత్వం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తుపై కలిగే ప్రభావం మొదలైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఈగల్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాలు సమాజంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నాయన్నారు. వీటికి ఆకర్షితులవుతున్న వారిలో అధికంగా యువత, విద్యార్థులే ఉన్నారాని తెలిపారు. సరదాగా ఒకసారి సేవించడానికి ప్రయత్నించి, చివరికి వాటికి బానిసలుగా మారిపోతున్నారన్నారు . వీటి వినియోగం వలన మెదడు, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. దీనివల్ల వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతోందని తెలిపారు. మత్తుపదార్థాల విక్రయం, అక్రమ రవాణా, వినియోగం చట్ట ప్రకారం నేరమని, ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈగల్ బృందాలు మరియు జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎవరైనా మత్తుపదార్థాలకు బానిసలై ఉంటే, వారిని ఆ ఉబిలోనుండి బయటకు తెచ్చేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహాయం చేస్తుందన్నారు. అటువంటి వారికి బాపట్ల జిల్లాలోని చిన్నగంజాంలో గల డి-అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్నా, వాటిని విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి, లేదా టోల్ ఫ్రీ నంబర్లు 1972, 112 లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమాజంలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలు, యువత తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు.

# ప్రజా పంపిణీ పారదర్శకత కోసమే స్మార్ట్ కార్డులు



- వలపర్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో ప్రజలకు ఎమ్మెల్యే ఏలూరి స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. వలపర్ల గ్రామంలో 2992 స్మార్ట్ రైస్ కార్డులను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గ్రామంలో 1700 మంది పెన్షన్ తీసుకుంటున్నారని, ప్రతినెల పెన్షన్ రూపంలో రూ. 60,68,000 పెన్షన్ దారులకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమానికి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పేదలను సంపన్నులుగా తీర్చిదిద్దేలా అద్భుత ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ స్మార్ట్ రైస్ కార్డుల ద్వారా బియ్యం, పిండి, పప్పులు, నూనె వంటి అవసరమైన సరుకులు పూర్తిగా పారదర్శకంగా, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇకపై ఏ విధమైన అవినీతి, మధ్యవర్తుల దోపిడీ లేకుండా ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సరుకు నేరుగా అందుతుందన్నారు. ఈ నూతన స్మార్ట్ కార్డు ద్వారా ఎవరి పేరుపై వస్తువులు తీసుకున్నారో, ఎన్ని సార్లు తీసుకున్నారో స్పష్టంగా నమోదు అవుతుందన్నారు. మన ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక హక్కుగా భావిస్తోందని పేద, మధ్యతరగతి కుటుంబాలు సౌకర్యవంతంగా జీవించడానికి ఆహార భద్రత చాలా ముఖ్యం అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి రక్షణ కవచంలా నిలుస్తాయని పేర్కొన్నారు. వలపర్ల గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వలపర్ల గ్రామానికి రూ. కోట్లతో సిసి రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రశాంతి, రాంబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా రామాంజనేయులు, సెక్రటరీ హరిబాబు, సర్పంచ్ బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు ,పిఏసిఎస్ అధ్యక్షులు హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంజన వెంకట సుబ్బారావు, బషీరు, గుంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జెండా ను ఎగురవేసిన నాయకులు

**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ సంస్థనానికి స్వాతంత్రం వచ్చిన రోజు ను పురస్కరించుకొని గన్నేరువరం మండల సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాను మరియు సిపిఐ జెండా ఎగురవేసిన సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో లో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతలా అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య గ్రామ కార్యదర్శులు బోయిని మల్లయ్య బోయిని తిరుపతి బొమ్మకంటి అంజయ్య చారి యువజన నాయకులు మోలుగురి ఆంజనేయులు ఎండీ నయీమ్ రాపోలు రాజమల్లు నృత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ల జాబితాపై బూత్ స్థాయి అధికారులతో సమావేశం

**నిర్వహించిన : ఎన్నికల అధికారి నారాయణ్ అమిత్**



**.నేటిసాక్షి, మిర్యాలగూడ :** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా ప్రత్యేక విశేష సవరణ Special Intensive Revision, SIR-2025) కు సంబంధించి బూత్ స్థాయి అధికారులతో (బిఎల్ఓ)లతో ఎన్నికల నమోదు అధికారి, 88-మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, సబ్-కలెక్టర్ నారాయణ్ అమిత్ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, సబ్-కలెక్టర్ నారాయణ్ అమిత్ బూత్ స్థాయి అధికారులతో సమీక్షించి, సవరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సమగ్ర సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఏఓ, తహసీల్దార్లు, డిటి (ఎలెక్షన్), ఎస్ఏ (ఎలెక్షన్) మరియు బిఎల్ఓ లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ యాదయ్య తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ యాదయ్య వెంకటరెడ్డి పాండురంగారెడ్డి ప్రశాంత్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి సురేందర్ యుగేందర్ గౌడ్ పుష్ప దర్శన్ జావిద్ బిక్షపతి ఏఎంసీ సెక్రటరీ సుజాత ఏడిఏ సుధారాణి ఎం ఏ ఓ నాగమణి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుమ్మడవెల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా గుమ్మడవెల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు తాళ్లవిష్ణు గౌడ్ నాగటి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది తెలంగాణ రజాకార్ల ఆగడాలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారు అఘూట్యాలను ఎండగడుతూ భారతదేశ హైదరాబాద్ సంస్థలని సెప్టెంబర్ 17 విమోచన దినంగా ప్రకటించడం జరిగింది. కొంతమంది ఓటు రాజకీయాల కోసం వాళ్ళ ప్రభుత్వాలు ఏర్పడ్డాక ఒక మాట ఏర్పడక ముందుకు ఒక మాట మాట్లాడుతూ తొత్తులుగా మారడం జరిగింది కాబట్టి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాల నుండి విమోచన దినంగా ప్రకటించాలని సూచించడం జరిగింది దానికి అనుగుణంగా గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్ మాజీ అధ్యక్షులు అజిలాపురం వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ కొత్త నరసింహ ఏ కుల లింగం ఉండేల మహేందర్ ఉండేలా యాదగిరి గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

- వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం. ఎంపీ. బైరెడ్డి. శబరి.



**నేటి సాక్షి నంద్యాల :** రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాల పై గత వైసీపీ పాలనలోని ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్య పి పి జీవో నే అమలు చేస్తున్నారని, కొత్త గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి మార్పులు చేయలేదని, రాష్ట్రంలో పనీ పాట లేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెధవలు మెడికల్ కళాశాలపై అడ్డదిడ్డంగా మొరుగుతుంటే తాను డాక్టర్ గా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సి వస్తుందని, వైసీపీ అవాస్థవ ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, మహిళల ఆరోగ్యం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో దేశ వ్యాప్తంగా లక్ష ఉచిత మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అతిథిగా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ..**

ఆకాశంలో సగం, అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అభివృద్ధిలో మహిళలకు పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడులు పెద్ద పీఠ వేస్తున్నారని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, మహిళా చైతన్యంతోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని నమ్మిన నేతలు పీఎం మోడీ, సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అది జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై పడి అవాస్థవ ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని, సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని, అది ఓర్వలేని వైసీపీ తప్పుడు ప్రచారం మెడికల్ కళాశాలలపై చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. రెండు రోజుల క్రితం నంద్యాల వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కళాశాల గురించి మాట్లాడారనీ, వాస్తవాలు మాట్లాడింటే బాగుండేదని, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఎక్కడా అని ఆమె రవిని ప్రశ్నించారు. మరొక వైసీపీ రౌడీ వెదవ మీ జోబుల్లోంచి ఇచ్చారా, ఎవడబ్బ సొమ్ము మెడికల్ కళాశాలలకు ఇచ్చారని నోటికోచ్చినట్లు మాట్లాడడంపై బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 8,500 కోట్లు 17 మెడికల్ కళాశాలలకు ఇస్తే పనులు చేయకుండా మళ్ళీ మీరే నోరుపారేసుకోవడం ఏంటని వైసీపీ నాయకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలధీశారు.ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం కు కూడా వైసీపీ నాయకులకు తేడా తెలియదు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు వైసీపీ కి ఇదేళ్ళు పట్టింది. అవి కూడా అసంపూర్తిగానే వదిలేసి వెళ్లి పోయారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తి చేసి పేద విద్యార్థుల వైద్య విద్య, పేద రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల అని ఎందుకు వచ్చింది రవి గారు, మీ తప్పుడు నిర్ణయాలపై ఇక్కడి రైతులు హైకోర్టుకు వెళ్ళితే ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం అంటే కుదరదు అని కోర్టుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అని చెప్పి అనుమతి తెచ్చుకుంది అందరికీ తెలుసన్నారు.2023 లో 108 జీవో లో ఏముందో వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు పీజు చెల్లించే పరిస్థితి ఈ 108 జీవో లో ఉందా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలధీశారు. క్యాటగిరి బి. సి. లో రూ. 65 లక్షలు, కోటి రూపాయలు ఎందుకు నిర్ణయించారని ఈ అధిక ఫీజు పేద విద్యార్థులు చెల్లించి వైద్య విద్య నేర్చుకోగలరా వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం నిదర్శనం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం



- మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో.. రక్తదాన శిబిరాలు ఏర్పాటు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం లో మహా రక్త దాన శిబిరన్ని బీజేపీ మండల అధ్యక్షులు యదేశ్ , యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది..విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ , జన్మదినం సందర్భంగా అతి ఘనంగా రక్త దాన శిబిరన్ని అతి ఘనంగా నిర్వహించడం జరిగింది.75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందేలా శ్రీరాములు ,సేవా పక్వడా జిల్లా కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ ,మహేశ్వరం మండల సేవా పక్వడా కన్వీనర్ మాధవ చారి , సహా కన్వీనర్ యాదయ్య గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ , దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ , గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్ , బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ ,శ్రీధర్ రెడ్డి , హన్మంతు నాయక్ , నాగరాజు ,మాజీ సర్పంచ్ లు రఘుపతి , శంకర్, శ్రీనివాస్ , ఎంపీటీసీ కృష్ణ నాయక్ , యువమోర్చ నాయకులు రఘు గౌడ్ , ప్రకాష్ మాధవ్, ఉపేందర్, చింటూ మరియు బూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటిసాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 17 :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు-2025లో భాగంగా నేడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయ అధికారులతో, సిబ్బంది తో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... భారత దేశములో అందరికి ఆగస్ట్15న స్వతంత్రం వస్తే నిజాం ప్రాంతంగా పిలువబడుతున్న మన హైదరాబాద్ ప్రాంతానికి స్వతంత్ర సమరయోధులు పోరాటం తో సైనిక చర్యను జరిపి 1948 సెప్టెంబర్17 న భారత యూనియన్ లో కలిపి ప్రాంతానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ను కల్పించారని అన్నారు. ఆ క్రమం లో దేశంలో అన్ని సంస్థనాలు భారత యూనియన్ లో కలిసినప్పటికి నిజాం రాజు కలవడానికి ఇష్టం లేకపోవడం, అలాగే అప్పట్లో ఖాసీం రజ్వి ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి వారు పోరాటాలు సాగించేవారని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. చరిత్రను మనం మరవకూడదని, చరిత్రను తెలుసుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు పనితీరు చాలా బాగుందని అదే ఉత్సాహంతో ఇంకా బాగా పని చేసి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది అందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు ఎన్ లింగయ్య , మహేష్ ,CI శివ శంకర్, నరసింహ, లు రాముడు, నరేష్, పురుషోత్తం, లు శివ శంకర్, మద్దయ్య, శ్వేత, శిరీష, ఆర్మ్డు రిజర్వ్ పోలీసులు, స్టాఫ్, మొదలగువారు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

**మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీ**

**బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: లక్ష్మారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు.తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు..బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు భౌతిక కాయానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డ కింద పల్లిలోని ఆయన ఇంటి వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. సుబ్రమణ్యం నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్ సీపీ నేతలు మల్లం చంద్రమౌళి రెడ్డి, షేక్ మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పాకాల చరణ్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డిలు వున్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

**మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 17 :** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయానిది ద్వారా మండలంలోని లింగాపూర్ కు చెందిన అక్కారం కిష్టయ్య కు రూ:25వేలు, వెంకట్రావుపేటకు చెందిన కొమ్మెర వేణుగోపాల్ రెడ్డికి రూ:54వేలు మంజూరు కాగా వారికి చెక్కులను అందించారు. కార్యక్రమం లో నాయకులు బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, జహంగీర్, కిషన్ తదితరులు ఉన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
18 సెప్టెంబర్2025


# సమతుల ఆహారం..సంపూర్ణ ఆరోగ్యం



- పోషణ మాస ఉత్సవాలు ప్రారంభం
- అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహణ

**నేడు సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 17** :మాత శిశు మరణాలను నివారించడంతో పాటు ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు పిల్లలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ పోషణ స్థాయిని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభించారు. అక్టోబర్ 16వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ పోషణ మాసంలో గర్భిణీలు బాలింతలతో సమావేశాలను ఏర్పాటు చేసి పౌష్టికాహారం పై అవగాహన కల్పించనున్నారు. స్వయంగా అంగన్వాడీలు తయారుచేసిన పౌష్టికారాన్ని వారికి అందించనున్నారు. సిద్దిపేట జిల్లాలో ఐడిసిఎస్ కేంద్రాలు ఐదు, అంగన్‌వాడీ కేంద్రాలు 1150, గర్భిణిలు 6152, బాలింతలు 4995, ఐదేళ్ల లోపు పిల్లలు 60836 మంది ఉన్నారు.

### పౌష్టికాహారం అందజేత...

అంగన్ వాడి కేంద్రాల ద్వారా ఇప్పటికే గర్భిణీలు బాలింతలు మూడు నెలల లోపు పిల్లలకు పాలు గుడ్లు, బాలమృతంతో పాటు పలు రకాల పౌష్టికారాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా పిల్లల ఎత్తు బరువు తీసుకొని వారికి అవసరమైన వైద్య పరీక్షలను చేయిస్తున్నారు. అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే ఐదేళ్లలో పిల్లలకు ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు బాలింతలు పిల్లలకు సంపూర్ణ మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. నెలకు 30 గుడ్లు రోజు ఒకటి, 200 మిల్లీలీటర్ల పాలను ఇస్తూ మాతా శిశు ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు.

### పోషణమాసం కార్యక్రమం..

స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు పౌష్టికారం పదార్థాల వినియోగంపై అవగాహన. గర్భిణులు బాలింతలు చిన్నపిల్లల పోషణపై సలహాలు సూచనలు ఇస్తారు. అనుబంధ ఆహారాల తయారీ వంటకాల పోటీలు నిర్వహిస్తారు. కిశోర బాలికలకు వైద్య పరీక్షలతో పాటు పిల్లల బరువు ఎత్తు కొలతలను తీయడం ఆహారంలో చక్కెర నూనె వినియోగం తగ్గించడంపై అవగాహన కల్పిస్తారు. చిన్నారుల తల్లిదండ్రులు సంరక్షకులకు అనుబంధ ఆహారంపై పోటీలు అదేవిధంగా తల్లిదండ్రులతో పోషకాహారం ప్రతిజ్ఞ అంగన్ వాడి కేంద్రాల్లో కథలు చెప్పడం బొమ్మల ప్రదర్శన వాటి ద్వారా ఈసిసి మూడేళ్ల పిల్లల ఆరంభ అభివృద్ధి ప్రేరణ కోసం దృష్టి సారించాల్సిన కార్యక్రమాలు తల్లిదండ్రులతో చేయించడం జరుగుతుంది. పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు ఆకలి పరీక్షలు గ్రోత్ మానటరింగ్ పిల్లల బరువు ఎత్తును కొలవడం జరుగుతుంది. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాపడం పిల్లల అనుబంధ ఆహారం పై అవగాహన పెంచడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు జీవన శైలిపై అవగాహన కల్పిస్తారు. స్థానిక వంటకాలు చిరుధాన్యాలు కూరగాయలు స్వదేశీ బొమ్మల తయారీ పోషన్ మిషన్ వంద రోజుల ప్రచారం గ్రామ వార్డుల సభలు పర్యావరణ పరిరక్షణ పై ప్రతిజ్ఞ గృహ సందర్శన అంగన్ వాడి కేంద్రాల్లో శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

పోషణస్థాయిని పెంపొందిస్తాం..సిడిపిఓ సరిత, గజ్వేల్

గర్భిణులు బాలింతలకు స్వాస్తికారంపై అవగాహన కల్పిస్తున్నాం. గర్భిణులు బాలింతలు పోషకాహార తీసుకుంటే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమ పద్ధతిలో తీసుకుంటే మంచిది. అంగన్వాడి కేంద్రాలో అన్నప్రసాన్న జన్మదిన వేడుకలను కూడా నిర్వహించనున్నాం. పోషణ స్థాయిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం.

# ఛలో మెడికల్ కాలేజీని విజయవంతం చేయండి

### జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ ఈనెల 19వ తేదీన మదనపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేఖించడానికి చేపట్టిన ఛలో మెడికల్ కాలేజీని విజయవంతం చేయాలని జిల్లా వైస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం యువజన విభాగం, విద్యార్థి విభాగం నేతలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన మదనపల్లిలో ప్రయివేటు పరం చేయనున్న మెడికల్ కాలేజీని సందర్శించి నిరసన వ్యక్తం చేయనున్నట్టు తెలిపారు. ఆ నిరసనకు పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు, యువజన విభాగం నాయకులు తరలి రావాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభిస్తే ఆయనకు మంచిపేరు వస్తుందన్న అక్కసుతో ఒకటిన్నర సంవత్సరంగా పేద విద్యార్థులకు ఆ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకురాకుండా కాలయాపన చేశారని విమర్శించారు. ఏడాదిన్నర కాలంగా ఆ కాలేజీలను ప్రారంభించకపోవడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు మెడికల్ సీట్లు కోల్పోయారని, వైద్య విద్యను పేదలకు దూరం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా..? అంటూ ప్రశ్నించారు. జగనన్న చేసిన మంచిని కూటమి ప్రభుత్వం ఎంతో కాలం కప్పి పుచ్చలేరని, ఆ ప్రభుత్వంలో కట్టించిన కాలేజీలను వెలుగులోకి తీసుకురావడానికి వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం మెడికల్ కాలేజీల సందర్శనకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే మదనపల్లి మెడికల్ కాలేజీని జిల్లా నలుమూలల నుంచి వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు వెళ్లి సందర్శించడం, అక్కడే వైద్య విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని బహిర్గతం చేయనున్నట్లు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెల్లడించారు.



### ఛలో మెడికల్ కాలేజీ పోస్టర్ల ఆవిష్కరణ

19న ఛలో మెడికల్ కాలేజీ పేరిట ముద్రించిన పోస్టర్లను చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ పోస్టర్లను ప్రతి మండలంలో పార్టీ నేతలు, కార్యకర్తలకు తెలిసేలా పంపిణీ చేయాలని, 19వ తేదీన ప్రతి ఒక్కరు మదనపల్లి చేరుకుని పేద విద్యార్థులకు బాసటగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శశిధర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి, మండల అధ్యక్షులు గూడూరు రఫీ, వినోద్ కుమార్, నక్క హరినాథ్ , శేష రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు ముని రెడ్డి, రామ్ తేజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు నరేశ్ , వెంకటరమణ నాయక్ , ప్రతీప్, మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం కోసమే సీఎంఆర్ఎఫ్




- పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి
- ఒకేరోజు రూ.1,03,31,200 కోట్ల చెక్కులు పంపిణీ

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు):** పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధిని సీఎం చంద్రబాబు అందిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన రూ. 1,03,31,200 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనారోగ్య సమస్యలతో చికిత్స చేసుకున్న పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేస్తూ పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. పేదలకు సేవ చేయాలనే తలంపుతో క్యాంపు కార్యాలయంలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి అనునిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ. 9 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు వెల్లడించారు. ఒక్క రూపాయి తీసుకోకుండా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేస్తుందని ఏమ్మెల్యే ఏలూరి తెలిపారు. పేదల సంక్షేమానికి ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంస్కరణలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్య సేవలు అందించేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.గత ప్రభుత్వ లో 500 కోట్ల రూపాయల విలువైన రోడ్ల పనులు క్యాన్సిల్ చేశారని,ఇప్పుడు ఆ పనులు చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు.

### అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంది

అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉందని గోడౌన్ సమస్య వల్ల ఆలస్యంగా కొనుగోలు ఆలస్యం అవుతుందని ఎవరు ఆధార్ పడవద్దు అని ప్రతి ఒక్కరి సరుకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ఎక్కడా లేనివిధంగా సాహసోపేత నిర్ణయాన్ని తీసుకొని నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేసిందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకు రైతుల ఖాతాలో నగదు జమ చేసినట్లు వెల్లడించారు. సరిపడ గోడౌన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల కొంత సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు. వీటిని అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతనని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ప్రతి రైతు పొగాకును కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

# మోదీ 75వ యేట 75 మంది రక్తదాతలు

### రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి కేశంపేట్ సెప్టెంబర్ 17:** కేశంపేట్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,మోదీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంలో 75 మంది రక్తదానం చేయడం ద్వారా ప్రత్యేకతను చాటారు.మండలంలోని అన్నివర్గాలవారు రక్తదానంలో పాల్గొని,దాన్ని మోదీకి అంకితం చేశారు.అదేవిధంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం జరపకపోవడం విడ్డూరమని,అయితే కేంద్ర ప్రభుత్వం జరపడం సంతోషకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెూంశాఖ తన వద్ద ఉంచుకుని కూడా పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాకాన్ని ఎగరేయకపోవడం విచిత్రమని విమర్శించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ నాటి నిజాం పాలన ముగిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తూ,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# యువత రాజకీయ శిక్షణ తరగతులు పోస్టర్ ఆవిష్కరణ




**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 17 :** కేంద్రంలోని అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20,21, తేదీలలో (దుబ్బాక) రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించబోయే యువత రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్సై తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశంలో మంచి రాజకీయ వ్యవస్థ కోసం యువత ముందుండాలని నేటి సమాజంలో యువతనే రాజకీయంగా ఎదగాలని యువతకు ప్రత్యేక శిక్షణ కోసం రాజకీయ నిపుణులు, సైకాలజిస్టులు, మోటివేషన్ స్పీకర్స్, బిజినెస్ గ్రోత్ స్ట్రాటెజిస్ట్, ప్రముఖవక్తల చేత శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యువత తప్పకుండా ఉచిత రిజిస్ట్రేషన్ స్కానింగ్ కోడ్ చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిఐటియు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తోట అంజిరెడ్డి, జిగిరి అమర్, రాజేశం, కాస కిష్టయ్య, దేవరాజు, అస్క స్వామి, మొగుళ్ల మల్లేశం, నక్క సాయి, మద్దెల చంద్రం, సదానందం, కరుణాకర్, రోశయ్య, అంజయ్య, చీమల రాములు, మల్లయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన నీలం మధు ముదిరాజ్



**నేటి సాక్షి సెప్టెంబర్ 17 (జిన్నారం) :** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ 6వ వార్డులోని రెడ్డి లక్ష్మణ్ రావు,కు ₹60,000 రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
21
గురువారం
18 సెప్టెంబర్ 2025

# తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, "జై తెలంగాణ %-% జై భారత్" నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయ దినం, నిజాం పాలనను ముగించి స్వేచ్ఛ సాధించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు,ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలబడాలని ప్రభావవంతంగా పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్ రమాదేవి శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి నవార్ శ్రీనివాస్ రెడ్డి కొంతం సంపత్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి రావుల మల్లేష్ రాష్ట్ర నాయకులు దాల సందీప్ జిల్లా నాయకులు కుంటి భాస్కర్ అగ్రిసెట్టి సైదులు కొంత మురళీధర్ రెడ్డి జగదీశ్వర్ రాజు లోకం నర్మదా పద్మ లోకం శ్రీనివాస్ గౌడ్ మంగపతి నాయక్ సామ సుధాకర్ రెడ్డి శీను నాయక్ బంగారు రాహుల్ క్యారగారి అరవింద్ కందికంటి కిరణ్ గౌడ్ రమేష్ నాయక్ నవారు బంగారు సురేష్ రోహిత్ రెడ్డి బిట్టు చైతన్య అభిలాష్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం %డ% బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలుపుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం
- ఆ నాడు నిజాం పాలన అంతం...నేడు ప్రజాపాలన ప్రారంభం : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యం, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వంలో చివరి నిజం తెలంగాణ ప్రాంతాన్ని భారత సమాఖ్యలో విలీనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ శాఖ, ఎన్ ఎస్ యూ ఐ, ఐ ఎన్ టి యూ సి నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. సిడిపిఓ కార్యాలయంలో : పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సిడిపిఓ ఆర్. మమత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటం విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో : పట్టణంలోని సబ్-కలెక్టర్, మిర్యాలగూడ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం-2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ నారాయణ్ అమిత్ జాతీయ పతకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం లక్ష కోట్ల మోసం- పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ..**

**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 17:** పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నేలకొండపల్లి మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముతాపురం గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజేశ్వరపురం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తకొత్తూరు గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించి, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. భైరవునిపల్లి గ్రామంలో రూ.4.5 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ.6.5 కోట్లతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి "ఎప్పటి నుంచో సెంట్రల్ లైటింగ్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో పనులు సగంలో వదిలేశారు. మేము ఆరున్నర కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేశాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగుతున్నాం. పేదల సంక్షేమమే మా ధ్యేయం. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 11 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు అందించాం" అని తెలిపారు. "వరి వేస్తే ఉరి అన్న దొర పాలనలో రైతు ఇబ్బందులు పడ్డాడు. ఇందిరమ్మ ప్రభుత్వం కాలంలో రైతుకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇచ్చాం. కానీ ఇళ్లు ఇస్తే కమీషన్ రాదనే కేసీఆర్, లక్ష కోట్లతో కాళేశ్వరం మోసం చేశాడు. పేదల ఇళ్లే నిజమైన అభివృద్ధి, ప్రజలే మా బలం" అని పేర్కొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి

**సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ.**

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 17 :** ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల నుండి అనుమతులు కానీ వే బిల్లు గాని లేకుండా ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని ట్రాక్టర్ ని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరైనా అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకూడదని, భవిష్యత్తులో నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి, ఇలాంటి కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. తనిఖీలో డీఎస్పీ రాజశేఖర్ రాజు తహసీల్దార్, రూరల్ సీఐ మరియు యస్ఐ పాల్గొనడం జరిగింది.



# ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా శంకర్ పల్లిలో రక్తదాన శిబిరం




**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ) శంకర్పల్లి న్యూస్ :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు శంకర్ పల్లి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మహానీయుడని కొనియాడారు. సింధూర ఆపరేషన్ చేపట్టి భారతదేశం యొక్క తడాఖాను పాకిస్థాన్ కు చూపించారని చెప్పారు. నరేంద్ర మోడీ 100 సంవత్సరాలు జీవించి దేశానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, చేకూర్త కృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి భయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 17 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం మరియు పాఠశాల లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి, జి. చంద్రారెడ్డి, ఏ.శ్రీనివాస్ రెడ్డి, జి.నరసింహారెడ్డి, జి.వెంకటేశ్వర్ రెడ్డి, జి. రామచంద్రారెడ్డి, ఎం. నర్సింలు, ఎం. శ్రీనివాసులు, బలరాం, జి సంజీవ, బసవరాజులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




**నేటి సాక్షి, అనంతగిరి:** ఈనెల 19, 20, 21వ తేదీలలో తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ ప్రో పోస్టర్ను సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ సూర్యాపేట సూర్యాపేట జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ గొట్టం రవి ఆవిష్కరణ చేశారు అనంతగిరి మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటో గ్రాఫర్స్ మార్కెట్ లలో తట్టుకోవాలంటే ప్రతిఒక్క ఫోటో గ్రాఫర్ వీడియోగ్రాఫర్ అత్యాధునిక టెక్నాలజీనీ పెంపొందించుసుకోవాలని వారు అన్నారు ప్రతి ఒక్కరు హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పోకి హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్ సాయి గరిడేపల్లి ఉపేందర్ దామోదర్ రెడ్డి మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు